ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

# SUPHALA AKSHARAM

## కుదుట పడ్డ స్టాక్ మార్కెట్లు

నష్టాల నుంచి స్వల్పంగా లాబాల్లోకి



➤ 2వ పేజిలో..

FRIDAY 06TH MARCH 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 333 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 06 మార్చి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 333 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బెంగాల్ గవర్నర్ ఆనందబోస్ రాజీనామా

- రాజకీయ ఒత్తిళ్లు కారణమై ఉండొచ్చన్న మమత



కోల్‌కతా, మార్చి5 అక్షరం న్యూస్) పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర గవర్నర్ సీవీ ఆనంద బోస్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ విషయాన్ని పశ్చిమ బెంగాల్ లోక్ భవన్ వర్గాలు వెల్లడించాయి. అయితే, ఆయన రాజీనామాకు గల స్పష్టమైన కారణాలు తెలియరాలేదు. సీవీ ఆనంద బోస్ రాజీనామాపై పశ్చిమ బెంగాల్ సీఎం మమతా

➤ మిగతా 2వ పేజిలో..

## తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

- తెలంగాణలో 14 నుంచి, ఎపిలో 16 నుంచి పరీక్షలు
- వాట్సాప్ ద్వారా హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్‌కు అవకాశం



హైదరాబాద్,మార్చి5(అక్షరం న్యూస్) తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదల య్యాయి. తెలంగాణలో మార్చి14 నుంచి.. ఏపీలో16 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే గడువు ఉంది. దీంతో ఆయా రాష్ట్రాల ఎస్ఎస్‌సీ బోర్డులు పరీక్షల హాల్‌టికెట్లను గురువారం విడుదల చేశాయి. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లలో వేర్వేరుగా అందుబాటులో అధికారులు ఉంచారు. తెలంగాణలో విద్యార్థులు తమ హాల్‌టికెట్లను బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్ , ఏపీ విద్యార్థులు వాట్సాప్‌లో హాల్ టికెట్లు పొందవచ్చు. ఇక ఏపీ విద్యార్థులు మనమిత్ర (వాట్సాప్ నంబర్ 9552300009) లేదా లీప్ యాప్ ద్వారా.. అలాగే తెలంగాణ విద్యార్థులు వాట్సప్ నంబర్ (8096958096) ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలా కుదరకుంటే.. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల

➤ మిగతా 2వ పేజిలో..



## ముగిసిన రాజ్యసభ నామినేషన్లు

- కాంగ్రెస్ నుంచి ఇద్దరు, ఒక ఇండిపెండెంట్ పోటీ
- పదిమంది ఎమ్మెల్యేల సంతకాలు చేయించని ఇండిపెండెంట్

హైదరాబాద్,మార్చి5(అక్షరం న్యూస్) రాజ్యసభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం ముగిసింది. నామినేషన్లు ముగ్గురు వేసినా, ఇండిపెండెంట్‌గా వేసిన సాయి అనే వ్యక్తి నామినేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంది. పదిమంది ఎమ్మెల్యేల సంతకాలు చేయాల్సి ఉన్నా, అతను కేవలం నామినేషన్ వేశారు. దీంతో స్క్రూటినీలో చెల్లుబాటు కాదు. ఈ కారణంగా ఇద్దరి ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ తరఫున తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్

➤ మిగతా 2వ పేజిలో..

# యుద్ధం మన పెరట్లోకి వచ్చేసింది!

- ఇరాన్ నౌకను శ్రీలంక సమీపాన ముంచేశారు .. మన చమురు సరఫరాకూ ముప్పు
- ఈ తరుణంలో దృఢచిత్తం గల నేత కావాలి
- కానీ మోదీ లొంగిపోయారు: రాహుల్
- ఇరాన్ నౌకను పేల్చేస్తే స్పందనేదీ: ఖర్గే



న్యూఢిల్లీ, మార్చి 5అక్షరం న్యూస్) : 'యుద్ధం మన పెరట్లోకి ప్రవేశించింది. హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకను ముంచేశారు. కానీ ప్రధాని నోరు మెదపడం లేదు. ప్రస్తుత యుద్ధ వాతావరణంలో భారతదేశానికి దృఢచిత్తం కలిగిన నేత సారథిగా ఉండాల్సిన అవసరం ఉంది. అయితే ఇక్కడ అమెరికాకు లొంగిపోయిన, రాజీపడిన మోదీ ప్రధానిగా ఉన్నారు' అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఆక్షేపించారు. భారత వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని ఆయన తాకట్టుపెట్టారని గురువారం 'ఎక్స్'లో ధ్వజమెత్తారు. భారత్‌కు చమురు సరఫరా ప్రమాదంలో పడిందని తెలిపారు. 'మన దిగుమతుల్లో 40 శాతం హోర్ముట్ జలసంధి గుండానే రావాలి. ఎల్‌పీజీ, సీఎన్‌జీ సరఫరా పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది' అని వ్యాఖ్యానించారు. మోదీ ప్రభుత్వం భారత వ్యూహాత్మక, జాతీయ ప్రయోజనాలకు తిలోదకాలిచ్చిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. భారత్‌కు అతిథిగా వచ్చిన ఇరాన్ నౌక.. మనం ఆతిథ్యం ఇచ్చిన 'ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ-2026'లో పాల్గొని ఇంటికి తిరిగి వెళ్తుంటే.. హిందూమహాసముద్ర ప్రాంతంలో టార్పెడోతో పేల్చేశారు. దీనిపై మోదీ మూగవాడిగా ఉండిపోయారు. మన పెరట్లో జరిగిన ఘటనపై స్పందించనప్పుడు.. మహాసాగర్ సిద్ధాంతాలు, హిందూమహాసముద్ర ప్రాంతంలో భారత్ నెట్ సెక్యూరిటీ పవర్‌గా మారుతోందని మాకు ఉపన్యాసాలు ఇవ్వడమెందుకు? హోర్ముజ్ జలసంధి వద్ద 38 భారత వాణిజ్య నౌకలు, 1,100 మంది నావికులు చిక్కుకుని ఉన్నారు. కెప్టెన్ ఆశీ?షకుమార్ సహా భారతీయ నావికులు చనిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. క్రూడ్, చమురు నిల్వలు కేవలం

➤ మిగతా 2వ పేజిలో..



## మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

- మురుగు శుద్ది కేంద్రాలపై అశ్రద్ధ
- కాంగ్రెస్‌ది విధ్వంస పాలన
- నాగోల్ సమీపంలో మూసీని పరిశీలించిన కెటిఆర్ బృందం

హైదరాబాద్,మార్చి5(అక్షరం న్యూస్) మూసీ పేరుతో దోచుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పాలనలో వికాసం, కాంగ్రెస్ పాలనలో విధ్వంసం కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ఇటుకను పేర్చనోడికి కూల్చే హక్కులేదని మండిపడ్డారు. నాగోల్ మూసీ

➤ మిగతా 2వ పేజిలో..

## లిక్కర్ కేసు కొట్టేయడంతో స్వామికి మొక్కు

- తిరుమలకు కాలినడకన చేరుకున్న కవిత
- త్వరలోనే రాజకీయ పార్టీ ఏర్పాటు
- తెలంగాణ ఫస్ట్ నినాదంతో ముందుకు వెళతామని ప్రకటన



తిరుపతి,మార్చి5(అక్షరం న్యూస్) తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తిరుమలకు కాలినడకన వెళ్లి శ్రీవారిని దర్శనం చేసుకునేందుకు తిరుపతి చేరుకున్నారు. తిరుపతిలోని అలిపిరి వద్ద నుంచి కాలినడకన తిరుమల బయల్దేరిన ఆమె.. ముందుగా మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.. గత నాలుగేళ్లుగా చేయని తప్పుకు తాను మానసిక వేదన అనుభవించానని కవిత తెలిపారు. అయితే దేవుడి దయతో తనపై ఉన్న కేసును కోర్టు పూర్తిగా కొట్టివేసిందని చెప్పారు. ఆ కేసు నుంచి విముక్తి లభిస్తే కాలినడకన తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శించుకుంటానని

➤ మిగతా 2వ పేజిలో..

## గణపతి లొంగిపోతున్నట్లుగా ప్రచారం

2

## వరుసగా రెండోసారి ఫైనల్లో భారత్..!

### బెథెల్ భయపెట్టినా విజయం మనదే..



పొట్టి ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. భారీ స్కోర్ల మ్యాచ్‌లో ఇంగ్లండ్ కడదాకా పోరాడిన వాంఖడేలో విజయంతో మురిసింది. జాకబ్ బెథెల్(105) భయపెట్టినా.. బుమ్రా(33-1), పాండ్యా(2-38)లు డెత్ ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్ చేసి ప్రత్యర్థిని పడగొట్టారు. మ్యాచ్ చేజారుతున్న వేళ బౌండరీ లైన్ వద్ద అక్షర్ పటేల్.. తిలక్ వర్మ పట్టిన క్యాచ్‌లు భారత విజయంలో కీలకమయ్యాయి. ఉత్కంఠ రేపిన రెండో సెమీఫైనల్లో భారత్ అద్భుత విజయం సాధించింది. వెస్టిండీస్‌ను ఓడించిన ఆత్మవిశ్వాసంతో వాంఖడేలో ఇంగ్లండ్ బౌలర్లను ఉతికేస్తూ 253 రన్స్ కొట్టిన టీమిండియా.. రికార్డు ఛేదనలో ప్రత్యర్థి గొప్పగా

➤ మిగతా 2వ పేజిలో..

# బెంగాల్ గవర్నర్ ఆనందబోస్ రాజీనామా

➢ మొదటి పేజి తరువాయి

బెనర్జీ స్పందించారు. ఆయన రాజీనామా విషయం తెలిసి తాను షాకయ్యానని చెప్పారు. 'గవర్నర్ రాజీనామాకు గల కారణం ప్రస్తుతానికి నాకు కూడా తెలియదు. ప్రస్తుత పరిస్థితుల్ని చూస్తుంటే నాకేమీ ఆశ్చర్యం అనిపించడం లేదు. త్వరలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర మంత్రి నుంచి ఆయన మీద రాజకీయపరమైన ఒత్తిడి ఉండొచ్చు. కొత్త గవర్నర్‌గా తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిని నియమిస్తున్నట్లు కేంద్ర మంత్రి నుంచి సమాచారం అందింది. గవర్నర్ తొలగింపు, కొత్త గవర్నర్ నియామకంలో కేంద్ర మంత్రి నన్ను సంప్రదించలేదు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. సహకార విధానానికి కేంద్రం తగిన గౌరవం, ప్రాధాన్యం ఇవ్వాలి. రాష్ట్రాల గౌరవాన్ని కాపాడాలని మమత వ్యాఖ్యానించారు. ఇక.. గవర్నర్‌గా రాజీనామా చేసిన సీవీ ఆనంద బోస్ పశ్చిమ బెంగాల్‌లో మూడున్నరేళ్లు సేవలందించారు. ఆయనకు, సీఎం మమతా బెనర్జీకి మధ్య అనేక విభేధాలు తలెత్తాయి. అందువల్లే గవర్నర్ల వ్యవస్థను మమత తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆనంద బోస్ ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. ఆయన కేంద్ర మంత్రుల్ని తన రాజీనామా విషయంపై సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు త్వరలోనే నోటిఫికేషన్ వెలువడనుంది.

# తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

➢ మొదటి పేజి తరువాయి

వద్ద నుంచి కూడా ఈ పరీక్ష హాల్ టికెట్లను విద్యార్థులు పొందవచ్చు. తెలంగాణ అభ్యర్థులు 8096958096 వాట్సప్ నంబర్‌కు హాయ్ అని సందేశం చేయగానే మీ ఫోన్‌కి వెల్‌కమ్‌టూ మీ సేవ అని వస్తుంది. చాట్‌లో టైప్ చేసి మెసేజ్ చేయండి. మీ మొబైల్‌కు ఒక లింక్ వస్తుంది. ఆ లింక్‌ను ఓపెన్ చేసి జిల్లా, పాఠశాల పేరును ఎంచుకోండి.విద్యార్థి పేరు, పుట్టిన తేదీ నమోదు చేస్తే హాల్‌టికెట్ మీ ఫోన్‌లోనే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోండి. ఏపీలో వాట్సప్‌లో డౌన్‌లోడ్ ఇలా.. మీ ఫోన్‌లో 552300009 నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపాలి. సర్వీస్ సెలక్షన్ అనే ఆప్షన్ వస్తుంది. ఎడ్యుకేషన్ సర్వీసెస్‌ను ఎంచుకోండి.

అక్కడ ఎస్ఎస్సీ హాల్‌టికెట్ అనే ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవాలి. అప్లికేషన్ నంబర్/ చైల్డ్ ఐడీతోపాటు పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయాలి. రెగ్యులర్/ప్రైవేట్/ ఓఎస్-ఎస్సీ రెగ్యులర్/ఒకేషనల్‌లలో మీకు సంబంధించిన కేటగిరీని ఎంచుకొని కన్‌ఫర్మ్ చేయాలి. ఆ తర్వాత కొన్ని నిమిషాలకు హాల్‌టికెట్ మీ వాట్సప్ నంబర్‌కే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోవాలని సూచించారు.

# ముగిసిన రాజ్యసభ నామినేషన్లు

➢ మొదటి పేజి తరువాయి

దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. సింఘ్వీ.. మూడు సెట్‌ల నామినేషన్లు దాఖలు చేయగా.. వేం నరేందర్ రెడ్డి నాలుగు సెట్‌లు, ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి.. ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు ఎమ్మెల్యేలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఈ నామినేషన్లను ఎన్నికల అధికారి పరిశీలించనున్నారు. ఎమ్మెల్యేల సంతకాలు లేని ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించనున్నారు. దాంతో అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ అభ్యర్థులు నిలవనున్నారు. వీరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బరిలో నిలపలేదు. గతంలో తెలంగాణ నుంచి రాజ్యసభకు వెళ్లిన అభిషేక్ మను సింఘ్వీ పదవి కాలం మరికొద్ది రోజుల్లో ముగియనుంది. ఆయనకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మరోసారి రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించింది. ఇక తెలంగాణ నుంచి మరో రాజ్యసభ స్థానానికి తీవ్ర పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లు, సూపర్ సీనియర్లు దాదాపు 16 మంది పోటీ పడ్డారు. ఆ జాబితాలోని ఎవరికి ఈ రాజ్యసభ స్థానం దక్కుతుందంటూ తీవ్ర ఉత్కంఠ సైతం నెలకొంది. అందుకోసం బుధవారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. పార్టీ అగ్రనేతలతో వరుస భేటీలు అయ్యారు. చివరకు తన సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డి పేరు ఖరారు చేయించుకున్నారు.

# గణపతి లొంగిపోతున్నట్లుగా ప్రచారం

## సొంతూరులోనూ వార్తలపై ప్రజల ఆసక్తి

జగిత్యాల,మార్చి5(అక్షరం న్యూస్)మావోయిస్టు అగ్రనేత గణపతి స్వగ్రామం బీర్‌పూర్ బుధవారం రాత్రి టెన్షన్ వాతావరణం నెలకొంది. మావోయిస్టు అగ్రనేత ఢిల్లీలో లొంగిపోతున్నాడని వార్తలు రావడంతో గ్రామంలో ఒకేసారిగా టెన్షన్ వాతావరణం నెలకొంది. గ్రామంలోని వృద్ధులు, యువకులు, మహిళలు ఆసక్తితో టీవీల వద్ద కూర్చొని ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకున్నారు. ఉపాధ్యాయుడిగా ఉండి ఉద్యమాల్లోకి వెళ్లిన గణపతి ఇప్పుడు ఎలా ఉన్నాడో చూడాలనే ఆత్రుతతో బీర్‌పూర్ ప్రజలు ఎదురుచూస్తున్నారు.ముప్పాల లక్ష్మన్‌రావ్ అలియాస్ గణపతి లొంగిపోవాలని 2013లో బీర్‌పూర్ గ్రామంలో అప్పటి ఎస్పీ శివకుమార్ ఆద్వర్యంలో అంతర్మథనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ఎస్పీ శివకుమార్ బస చేశారు. వేదికపై గణపతి లొంగిపోవాలని జనస్రవంతిలో కలవాలని ఎస్పీ ఆహ్వానించారు.అయితీఏ సిఎం రేవంత్ బుధవారం ఢిల్లీ వెళ్లడం, హోంమంత్రి అమిత్ షాను క లిసిన సందర్భంలో నక్సల్స్ లొంగుబాటుపై చర్చించారు. ఇటీవల లొంగిన నక్సల్స్ వివరాలు అందించారు. అందులో ప్రముఖులు ఉన్నారు. ఈ క్రమంలో గణపతి కూడా లొంగిపోతాడని, పోలీసుకలు టచ్‌లోకి వచ్చాడని ప్రచారం సాగింది.

## మంగపేటలో అత్యధికంగా 39 డిగ్రీలు నమోదు

హైదరాబాద్,మార్చి5(అక్షరం న్యూస్) తెలంగాణలో భానుడు భగభగమంటున్నాడు. పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. గురువారం ములుగు జిల్లా మంగపేటలో అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, జగిత్యాల, ఖమ్మంలో 38.9 డిగ్రీలు, మంచిర్యాలలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముందని, వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

# కుదుట పడ్డ స్టాక్ మార్కెట్లు

## నష్టాల నుంచి స్వల్పంగా లాబాల్లోకి

ముంబై,మార్చి5 ((అక్షరం న్యూస్) పశ్చిమాసియాలోని ఉద్రిక్తతల కారణంగా గత మూడు సెషన్లలో భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు గురువారం కోలుకున్నాయి. అణు ఒప్పందం విషయంలో ఇరాన్ కాస్త వెనక్కి తగ్గినట్టు ఆ దేశ విదేశాంగ మంత్రి మాట్లాడడం సూచీలపై పాజిటివ్ ప్రభావాన్ని చూపింది. అలాగే కనిష్ఠాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం, అంతర్జాతీయంగా కొన్ని సానుకూల సంకేతాలు సూచీలను లాభాల వైపు నడిపించాయి. అలాగే డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి కాస్తంత కోలుకుంది. అలాగే ఆయిల్, గ్యాస్ రంగ స్టాక్స్‌లో కొనుగోళ్లు కూడా కలిసొచ్చాయి. చివరకు సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో రోజును ముగించాయి .గత సెషన్ ముగింపు (79,116)తో పోల్చుకుంటే గురువారం ఉదయం 400 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ఒక దశలో దాదాపు 1200 పాయింట్లు లాభపడి 80,303 వద్ద ఇంట్రాడే గరిష్ఠానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 811 పాయింట్ల లాభంతో 79,927 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 285 పాయింట్ల నష్టంతో 24,765 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్, నిఫ్టీలో మాజగాన్ డాక్, నాల్కో, బ్లూ స్టార్, బీఎస్ లిమిటెడ్, పెట్రోనాట్ ఎల్ఎన్‌జీ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. ఆయిల్ ఇండియా, కేపీఐటీ టెక్, ఎంఫసిస్, కోఫోర్జ్, పెర్సిస్టెంట్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 867 పాయింట్లు లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ 300 పాయింట్లు ఆర్జించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 91.60గా ఉంది.

# మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

➢ మొదటి పేజి తరువాయి

పరీవాహక ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సుందరీకరణ పనులను గురువారం బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాడు మూసీలోని మురుగు నీరుని శుద్ధి చేయాలని బీఆర్ఎస్ ముందుకెళ్లింది. దేశంలోనే అతిపెద్దది అయిన నాగోల్ ఎస్టీపీని రూ. 4వేలకోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు కూల్చకుండా, భూములు కోల్పోకుండా మూసీని అభివృద్ధి చేశామన్నారు. 2023 డిసెంబర్ వరకు 85 శాతం ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. 15 బ్రిడ్జీలు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. మిగతా పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బంగారుపల్లెంలో పెట్టి కేసీఆర్ తెలంగాణను అప్పగించారు. కాంగ్రెస్ స్వార్థం కోసం రూ. 16 వేల కోట్ల అయ్యే ప్రాజెక్ట్ వ్యయం పది రెట్లు పెంచి 1.50లక్షల కోట్ల భారీ స్కాంకు తెరతీశారని ఆరోపించారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టిస్తున్నది. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉంది అది కూలగొట్టే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ప్రజలను రోడ్డున పడేసి ఏం సాధిస్తారన్నారు. సీఎం రేవంత్, మంత్రులు ఇలా అందరి ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో దివ్యాంగులు ఇళ్లు కూల్చారు. ఖమ్మంలో పేదల గుడిసెలను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. ఇవన్నీ రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను బయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌కు రూ.16 వేల కోట్లతో మూసీని సుందరీకరించడం చేతకాకపోతే మేము చేసి చూపిస్తామని సవాల్ విసిరారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు హద్దే లేదని కేటీఆర్ విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని సీఎం రేవంత్ చెబుతున్నారు. రూ.16వేల కోట్లతోనే ఆ పనులను చేయొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించింది హామీల అమలు కోసమేనని గుర్తు చేశారు. రెండున్నరేళ్లలో ఒక్క ఇల్లు నిర్మించినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా. మూసీ సుందరీకరణ పనుల బాధ్యత మాకు అప్పగిస్తే రూ.16వేల కోట్లకే చేసి చూపిస్తాం. ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తాం అని కేటీఆర్ అన్నారు. కెటిఆర్ వెంట మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తదితరులు ఉన్నారు.

# యుద్ధం మన పెరట్లోకి వచ్చేసింది!

➢ మొదటి పేజి తరువాయి

## 25 రోజుల వరకే ఉన్నాయని ప్రభుత్వమే చెబుతోంది.

ఓపక్క చమురు ధరలు పెరుగుతుంటే.. రష్యా నుంచి చమురు దిగుమతి నిలిపివేయాలన్న డిమాండ్‌కు భారత్ తలొగ్గిన తర్వాత.. ఇంధన భద్రతకు సంబంధించి అత్యవసర ప్రణాళికేంటి? గల్ఫ్ దేశాలకు ఎగుమతయ్యే ఇతర సరుకుల వాణిజ్యం సంగతేంటి? గల్ఫ్ ప్రాంతంలో కోటి మంది భారతీయలు ఉన్నారు. వైద్య విద్యార్థులు సాయం కోరుతూ వీడియో సందేశాలు పెడుతున్నారు. వారి రక్షణకు భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేంటి?' అని విమర్శించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ తదితరుల హత్యపై మౌనం వీడని మోదీ ప్రభుత్వం.. ఇరాన్ నౌక విధ్వంసంపై స్పందించకపోవడం ఆశ్చర్యం కలిగించడం లేదని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు. 'మిలాన్ 13వ ఎడిషన్ గత నెల 19 నుంచి 25 వరకు విశాఖపట్నంలో జరిగింది. ఇందులో అమెరికా, ఇరాన్ సహా ఇతర దేశాలకు చెందిన 18 యుద్ధనౌకలు పాల్గొన్నాయి. ఇందులో పాల్గొని విశాఖపట్నం నుంచి స్వదేశానికి తిరిగి వెళ్తున్న ఇరాన్ యుద్ధ నౌకను ఈ నెల 4న శ్రీలంకలోని గాలేకు 40నాటికల్ మైళ్ల దూరాన అమెరికా ముంచేసింది. దీనిపై ఇప్పటి వరకూ కేంద్రం నుంచి స్పందన లేకపోవడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది' అని పేర్కొన్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

## కడియం విచారణ పూర్తి...దానం విచారణ 7కు వాయిదా

హైదరాబాద్,మార్చి5(అక్షరం న్యూస్)పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ కొనసాగుతోంది. గురువారం కడియం శ్రీహరిని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించారు. కొన్ని గంటలపాటు సాగిన ఈ విచారణ ముగిసింది. మరో ఎమ్మెల్యే దానం నాగేందర్ విచారణ పూర్తి కాలేదు. ఆయన విచారణను శనివారానికి అంటే.. మార్చి 7వ తేదీకి వాయిదా వేశారు. ఈ కేసులో శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు విచారణకు హాజరు కావాలని ఇరు వర్గాలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు సూచించారు. దీంతో ఈ పిటిషన్లను స్పీకర్ శనివారం విచారించనున్నారు. పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొన్న పలువురి ఎమ్మెల్యేల విచారణ ఇప్పటికే పూర్తయింది. వారందరికి స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్ చీట్ ఇచ్చిన విషయం విదితమే. ఈ కేసులో ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను విచారించాల్సి ఉంది. ఆయన విచారణ కూడా పూర్తయితే.. ఈ ఫిరాయింపుల వ్యవహారం ఒక కొలిక్కి వస్తుంది.

# వరుసగా రెండోసారి ఫైనల్లో భారత్..!

➢ మొదటి పేజి తరువాయి

పోరాడినా 246కే కట్టడి చేసింది. వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ ఫీల్డింగ్ మెరుపులు.. బుమ్రా, హార్దిక్ బౌలింగ్ టీమిండియాను గెలిపించాయి. 7 పరుగులతో విక్టరీ కొట్టిన టీమిండియా.. ఇంగ్లండ్‌పై వరుసగా రెండోసారి సెమీస్‌లో పైచేయి సాధించింది.

చివరి ఓవర్లో 30 రన్స్ అవసరమవ్వగా.. దూబే బంతి అందుకున్నాడు. సెంచరీతో జోరుమీదున్న బెథెల్ క్రీజులో ఉండడంతో అందరిలో ఉత్కంఠ. కానీ, స్ట్రెయిట్‌గా ఆడిన బెథెల్ రెండు పరుగులు తీసే క్రమంలో రనౌటయ్యాడు. అంతే.. భారత ఆటగాళ్లు అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. వరుసగా మూడు బంతుల్ని జోఫ్రా ఆర్చర్(19 నాటౌట్) సిక్సర్లుగా మలిచాడు. 240 పరుగులకే పరిమితమైంది. వికెట్ల తేడాతో గెలుపొందిన భారత్ ఆదివారం న్యూజిలాండ్‌తో టైటిల్ పోరులో తలపడనుంది.

### హార్దిక్ రెండో ఓవర్లోనే

భారీ ఛేదనలో రెండో ఓవర్లోనే హార్దిక్ పాండ్యా వికెట్ అందించాడు. ఫామ్‌లో లోని ఫిల్ సాల్ట్(5)ను ఔట్ చేసిన అతడు.. బుమ్రా ఓవర్లో హ్యారీ బ్రూక్(7) దొరికిపోయాడు. ఆ తర్వాత జాకబ్ బెథెల్(105) వరుణ్ చక్రవర్తి ఓవర్లో హ్యాట్రిక్ సిక్సర్లు బాదాడు. సింగిల్ తీయడమే పొరపాటైంది. ఆ తర్వాతి బంతికే పెద్ద షాట్ ఆడాలనుకున్న బట్లర్‌ను గూగ్లీతో బౌల్డ్ చేసిన వరుణ్ మూడో వికెట్ అందించాడు. కాసేపటికే అక్షర్ పటేల్ బౌలింగ్‌లో వరుసగా రెండు సిక్సర్లు బాదిన టామ్ బ్యాంటన్(17).. స్లో బంతికి బౌల్డయ్యాడు. దాంతో.. 95కే నాలుగు వికెట్లు పడ్డాయి. ఆ దశలో విల్ జాక్స్(35) జతగా రెచ్చిపోయాడు. సిక్సర్ల మీద సిక్సర్లు బాదిన ఈ చిచ్చరపిడుగు.. అర్ధ శతకంతో ఆశలు రేపాడు.

14వ ఓవర్లో వరుసగా మూడు వైడ్లు వేసినా.. అక్షర్ పటేల్ స్టన్నింగ్ క్యాచ్‌తో.. ఈ జోడీని విడదీసి.. 27 బంతుల్లోనే 50 రన్స్ రాబట్టిన.. సామ్ కరన్(18)ను తిలక్ బౌండరీ క్యాచ్‌తో పెవిలియన్ చేర్చాడు. అయినా.. క్రీజులో బెథెల్ ఉండడంతో ఇంగ్లండ్ విజయంపై ధీమాతో ఉంది. కానీ 18వ ఓవర్లో బుమ్రా ఆరు పరుగులు.. 19వ ఓవర్లో 9 రన్స్ ఇచ్చిన పాండ్యా వికెట్ తీశాడు. చివరి ఓవర్లో తొలి బంతికే బెథెల్ రనౌటవ్వగా.. భారత్ విజయం ఖాయమైంది. ఆఖరి మూడు బంతులకు ఆర్చర్(19 నాటౌట్) సిక్సర్లు సంధించగా.. ఇంగ్లండ్ 246కి పరిమితమైంది.

### రెచ్చిపోయిన శాంసన్, దూబే

ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌పై చెలరేగిన సంజూ శాంసన్(89) ఇంగ్లండ్ బౌలర్ల భరతం పట్టగా.. మిడిలార్డర్లో శివం దూబే(43) ఉతికేశాడు. వరుసగా రెండో అర్ధ శతకంతో భారీ స్కోర్‌కు సంజూ బాటలు వేయగా.. ఇషాన్ కిషన్(39) దూబే మెరుపులతో రాకెట్ వేగంతో పరుగులు వచ్చాయి. డెత్ ఓవర్లలో హార్దిక్ పాండ్యా(27), తిలక్ వర్మ(21)లు తమమార్క్ విధ్వంసంతో కదం తొక్కగా టీమిండియా 253 పరుగులతో ప్రత్యర్థికి కష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించింది.

# లిక్కర్ కేసు కొట్టేయడంతో స్వామికి మొక్కు

➢ మొదటి పేజి తరువాయి

మొక్కుకున్నానని, ఆ మొక్కును తీర్చుకోవడానికి ఇప్పుడు తిరుమలకు వచ్చానని వెల్లడించారు. అదే సమయంలో తెలంగాణ రాజకీయాల్లో కీలక ప్రకటన చేశారు. మరో రెండు నెలల్లో తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ పార్టీని స్థాపించనున్నట్లు చెప్పారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా ప్రజలకు సేవ చేసే పార్టీగా దీనిని తీర్చిదిద్దుతామని కవిత తెలిపారు. తెలంగాణ ఫస్ట్ అనే నినాదంతో ప్రజల సమస్యలను మైక్రో లెవెల్‌లో పరిష్కరించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్రను బీఆర్ఎస్ సరిగా నిర్వహించలేకపోయాయని ఆమె విమర్శించారు. మరోవైపు.. ఆంధ్రప్రదేశ్ ప్రజలపై తమకు ఎలాంటి ద్వేషం లేదని, రాజకీయ ఆధిపత్యాన్ని మాత్రమే వ్యతిరేకించామని కవిత స్పష్టం చేశారు. అలాగే హైడ్రా చర్యలపై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. హైడ్రా పేదలను ఇబ్బంది పెట్టి పెద్దల కోసం పనిచేస్తోందని ఆరోపించారు. తాను ఎప్పుడూ పేదల పక్షాన నిలబడి పోరాడతానని కవిత అన్నారు. అలాగే తనకు న్యాయం చేసిన న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఖమేనీ మృతికి భారత్ సంతాపం

న్యూఢిల్లీ,మార్చి5((అక్షరం న్యూస్) ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతికి భారత్ సంతాపం తెలిపింది. ఈ మేరకు ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయానికి వెళ్లిన భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ భారత్ తరఫున సంతాప సందేశాన్ని రాశారు. అనంతరం ఇరాన్ రాయబారితో మిస్రీ మాట్లాడారు. ప్రస్తుతం ఇరాన్‌లో నెలకొన్న పరిస్థితులపై వారు చర్చించారు. ఇటీవల ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ బలగాలు దాడిచేసి ఆ దేశపు సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని హతమార్చాయి. దాంతో పొరుగు దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై, ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతిదాడులకు దిగింది. దాడులు, ప్రతిదాడులతో మధ్యప్రాచ్యం దద్దరిల్లుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్ ప్రపంచదేశాలకు చమురు సరఫరాలో జీవనాడి లాంటి హార్ముజ్ జలసంధిని మూసివేసింది.

## నేటి నుంచి 99 రోజుల ప్రజాపాలన

ప్రత్యేక లోగో ఆవిష్కరించిన ప్రభుత్వం

హైదరాబాద్,మార్చి5 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లోగోను ప్రభుత్వం ఆవిష్కరించింది. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగనున్నారు. మార్చి 6 నుంచి ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుజిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక నిర్వహణపై జిల్లా కలెక్టర్లకు ఇటీవలే సిఎం నిర్దేశం చేశారు.మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక అయిదు దశల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమ నిర్వహణపై ఉమ్మడి జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి మంత్రితో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమావేశానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 12 వ తేదీన ఆయా జిల్లాల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు , సర్పంచులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఇందుకుగాను పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాయని అన్నారు. ఈ 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ, మండల, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని మరోసారి తెలిపారు. దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు తగు మార్గ దర్శకాలను జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 5 / అక్షరం న్యూస్ – :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత పాటిల్‌ను జిల్లా కోర్టు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినందుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత పాటిల్ కలెక్టర్ అంకిత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచించారు.

# చిన్నారుల ఉచిత ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఇంచార్జ్ ఎంఈఓ: రాజులు**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 5/అక్షరంన్యూస్: చిన్నారుల ఉచిత ఫిజియో థెరపీ సేవలనుసద్వినియోగం చేసుకోవాల ని ఇన్చార్జి మండల విద్యాధికారి రాజులు తెలిపారుగురువారంఎల్లారెడ్డి భవిత సెంట ర్ లో నిర్వహించినఫిజియోథెరపీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు ఇందులో ఎనిమిది మంది శారీరక దివ్యాంగవిద్యార్థులకు ఫిజియోథెరపీ సేవలు నిర్వహించినట్లు ఐ ఇ ఆ ర్ పి వెంకటేష్ తెలిపారు భవిత సెంటర్ లో డాక్టర్ అరుణ్ ఆధ్వర్యంలో ఈ సేవలు కొ నసాగుతున్నాయని ప్రతి సోమవారం 18 సంవత్సరాల లోపు యువతి యువకులకు ఫిజియోథెరపీ నిర్వహిస్తారని చుట్టూ ప్రక్క ల గ్రామాల అంగవైకల్యం ఉన్న చిన్నారుల కు సమాచారాన్ని అందించి భవిత సెంటర్ కు వచ్చేటట్లు చూడాలని అన్నారు ఈ కా ర్యక్రమంలోడాక్టర్ అరుణ్ సిజివి పద్మ తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్మీడి యట్ పరీక్షలు

**పరీక్షకేంద్రాలనుతనిఖీచేసినతహసీల్దార్ ప్రేమ్ కుమార్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 5/అక్ష రంన్యూస్:ఎల్లారెడ్డిఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో గురువారంపరీక్ష కేంద్రాల నుతాసిల్దార్ ప్రేమ్ కుమార్ తనిఖీ చేసి సం తృప్తి వ్యక్తం చేశారుఆదర్శపాఠశాలలో ఇం టర్ ప్రథమసంవత్సర మ్యాథ్స్ బి జువాల జీ హిస్టరీపరీక్షకు152 మంది విద్యార్థులుప రీక్ష రాయాల్సి ఉండగా148మంది పరీక్షకు హాజరయ్యారని నలుగురు విద్యార్థులు గై ర్ హాజరయ్యారని ప్రభుత్వ జూనియర్ క ళాశాలలో 192 మంది విద్యార్థులకు గాను 191 మంది విద్యార్థులు హాజరైనట్లు ఒక విద్యార్థి పరీక్షకు గైర్ హాజరయ్యారని ప్రిన్సి పల్ గాంధీ పరీక్ష కేంద్రాల సీఎస్ డి ఓ లు తెలిపారు

# ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో మున్సి పల్ చైర్మన్ కు సన్మానం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 5/అక్ష రంన్యూస్: ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్షుడు షేక్ గయా జుద్దీన్ అధ్యక్షతన నూతన మున్సిపల్ చై ర్మన్ పద్మ శ్రీకాంత్ తో పాటు నూతన కౌన్సి లర్లు గాదే తిరుపతి చంద్రయ్య దశరథం ల ను పూలమాలలుశాలువాలతో ఘనంగా స న్మానించారు ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూమున్సిపల్ నూతనపాలకవర్గం ఎల్లారెడ్డి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూశుభాకాంక్షలు తెలిపారుఈ కార్య క్రమంలోముస్లింవెల్ఫేర్ కమిటీఉపాధ్యక్షుడుసయ్యద్ మీర్ ఖాజాపాషాఅహ్మద్ పా షాముకర్రంసయ్యద్ ముబీన్ గులాంమహమూద్ అలీఈసాతదితరులుపాల్గొన్నారు.



# దేవుడి తర్వాత ప్రజలు వైద్యులనే నమ్ముతారు..









- **ప్రభుత్వ ఆసుపత్రికి ఎప్పుడు వెళ్ళిన డాక్టర్ ఉంటారనే నమ్మకం ప్రజలకు కల్పించాలి.**
- **అందుకు వైద్యులు అందుబాటులో ఉంటూ చిత్తశుద్ధితో పని చేయాలి.**
- **మంచి సేవలు అందించే ఆసుపత్రులకు, సిబ్బందికి ప్రత్యేక బహుమతులు... మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

ఖమ్మం జిల్లా / తిరుమలాయపాలెం / మార్చ్ 5 / అక్షరం న్యూస్ – :

గురువారం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్యులు, సిబ్బందితో కలిసి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. ?తిరుమలాయపాలెం ఆసుపత్రి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ఈ ఏడాది డిసెంబర్ నాటికి అందుబాటులోకి తీసుకురావాలని గుత్తేదారును మంత్రి ఆదేశించడం జరిగింది. అదే వేదికగా లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేయడం జరిగింది. తిరుమలాయపాలెంలో రూ. 26 కోట్లతో ఆసుపత్రి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది, ఒకప్పుడు కేవలం 30 బెడ్లతో, సరైన వసతులు లేక గిరిజన సోదరులు ప్రసవం కోసం, అత్యవసర చికిత్స కోసం ఖమ్మం వరకు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఉండేది, ఆ కష్టాలను తీరుస్తూ, ఇప్పుడు జిల్లా ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోని విధంగా అధునాతన వైద్య పరికరాలు, డయాలసిస్ యూనిట్, పూర్తిస్థాయి ప్రసవ సౌకర్యాలను నూతనంగా నిర్మిస్తున్న 100 పడకాల ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తున్నాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




అన్నారు.ప్రభుత్వం ఎన్ని కోట్లు ఖర్చు చేసినా, ఎన్ని భవనాలు కట్టినా.. రోగికి నమ్మకం కలిగించేది వైద్యులు మాత్రమే, దేవుడి తర్వాత ప్రజలు వైద్యులనే నమ్ముతారు, అర్థరాత్రి వచ్చినా వైద్యులు అందుబాటులో ఉంటారనే భరోసా పేద ప్రజలకు కలిగించేలా పని చేయాలని మంత్రి డాక్టర్లకు సూచించడం జరిగింది. చర్ల, మణుగూరు, ఇల్లెందు ఆసుపత్రుల్లో వైద్యులు ఇస్తున్న అద్భుతమైన సేవలను చూసి ఇతర మండలాల నుంచి కూడా రోగులు అక్కడికి వస్తున్నారని మంత్రి పొంగులేటి పేర్కొనడం జరిగింది. అదే స్ఫూర్తితో పాలేరు నియోజకవర్గంలోని ఆసుపత్రులు కూడా పని చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరడం జరిగింది.అదే విధంగా మంచి సేవలు అందించే ఆసుపత్రులకు, సిబ్బందికి ప్రత్యేక బహుమతులు అందించే కార్యక్రమాన్ని పాలేరు నియోజకవర్గం నుంచే ప్రారంభిస్తానని మంత్రి పొంగులేటి ప్రకటించడం జరిగింది. ?వైద్య సిబ్బంది తిరుమలాయపాలెంలో స్థానికంగా అందుబాటులో ఉండి ప్రజలకు సేవలను అందించి వారిలో నమ్మకాన్ని, ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల భద్రతా భావాన్ని కల్పించాలని మంత్రి స్పష్టం చేయడం జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం.. పేదల విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోంది అని కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తోంది అని వైద్యులు స్థానికంగా అందుబాటులో ఉండి ప్రజలకు ఏ సమయంలో నైనా వైద్యం లభిస్తుందనే నమ్మకం కల్పించినప్పుడే ప్రభుత్వ అసలైన లక్ష్యం నెరవేరుతుంది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.



# ఎన్నికల హామీని నెరవేరుస్తున్న మున్సిప ల్ కౌన్సిలర్

- **ఆడపిల్ల పెళ్ళికి 11వేలు బహుకరణ**
- **ప్రజల నుండి ప్రశంసలు అందుకుంటున్న మున్సిపల్ కౌన్సిలర్: సిద్ది శ్రీధర్ గుప్తా**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 5/అక్ష రంన్యూస్:ఎల్లారెడ్డి మున్సిపల్ 8వ వార్డ్ స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన మున్సిప ల్ కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్తా తన ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు ఎన్నికల ఫలితాల అనంతరం తన వార్డు లో ఓటరైన ఆడబిడ్డల వివాహానికి 11వేల రూపాయల బహుమానాన్ని అందిస్తున్నా రు బుధవారం తన వార్డులోని కీర్తిశేషులు నిమ్మ అశోక్ నిమ్మ వెంకటలక్ష్మి కుమార్తె అక్షయ వివాహం సాయి రాఘవతో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగింది ఈ వివాహానికి ఆయనహాజరైవధూవరులను ఆశీర్వదించి ఎన్నికలమేనిఫెస్టోలో ఇచ్చినమాట ప్రకారం వధువుకు 11 వేల రూపాయలతో పాటు చీరేసారేతో సత్కరించారు ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తనవార్డు ప్రజలకు సిద్దిశ్రీధర్ గుప్తాసొంత మేనిఫెస్టో ప్రకటిం చారు స్వతంత్ర అభ్యర్థిగానిలిచిన ఆయన మేనిఫెస్టో కు వార్డు ప్రజలు అధికార కాంగ్రె స్ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలను కాదని భా రీ మెజారిటీతో సిద్ధిశ్రీధర్ గుప్తాను గెలిపిం చారు గెలిచిన10 రోజులలోపే వార్డు ఓటర్ అయిన ఆడ కూతురు వివాహానికి 11,000 రూపాయలతో పాటు చీరసారే అందిం చారు 8వ వార్డుకు చెందిన మరో ఆడ కూతురు వివాహానికి నగదు అందించి హామీని కొనసాగిస్తున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎన్నికలసమయంలో ఇచ్చిన హామీలన్నీ ఐదేళ్లపాటు నెరవేరుస్తామన్నా రు వార్డుఓటర్లలో ఆడకూతురు జన్మిస్తే 11 వేలరూపాయలు మరణించిన వారి అంత్యక్రియలకు పదివేలరూపాయలనుకూడ అందించనున్నట్లు తెలిపారు త్వరలోనే వార్డు ప్రజలకు బాడీ ఫీచర్ అందుబాటులోకి తెస్తాననిఅన్నారు అలాగే తన వార్డులో ఇల్లు కట్టుకునే వారికి ఎలాంటి ముడుపులు చెల్లించకుండా ఇండ్ల అనుమతి ఇప్పిస్తానని ఆయన పునరుద్ఘాటించారుఈ కార్యక్రమం లో మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎడ్ల కిషన్ నాయకులు హాఫీజ్ పటేల్ రాచర్ల సంతోష్ కుమార్ గాదె సత్తయ్య తదితరులున్నారు

# మణుగూరులో జిల్లా కలెక్టర్ అంకిత్ సుడిగాలి పర్యటన









- ప్రభుత్వ సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు..
- విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట -- నాణ్యమైన భోజనం అందించడం అందరి బాధ్యత.
- విధి నిర్వహణలో నిర్లక్ష్యం సహించము : జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం / మణుగూరు / మార్చ్ 5 / అక్షరం న్యూస్ – : భద్రాద్రి కొత్తగూడెం

జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం మణుగూరు మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించి పలు ప్రభుత్వ సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాల, గుండు సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ గిరిజన మోడల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ ఆసుపత్రిలోని వార్డులు, ఔషధ నిల్వ గది, మందుల సరఫరా విధానం, ఔట్‌పేషంట్ విభాగం, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల సేవాభావంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రిలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మణుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, కిచెన్ షెడ్, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, బోధన విధానం గురించి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్‌లో ఆహార తయారీ విధానాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే విషయాన్ని ఆరా తీశారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు మరియు ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారు పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఫలితాల వివరాలు తెలుసుకొని ఈ ఏడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతతో పాటు పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, వారికి నాణ్యమైన ఆహారం అందించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గిరి యూనిట్ ద్వారా సరఫరా అవుతున్న చిక్కీలను స్వయంగా రుచి చూసి వాటి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని కూడా రుచి చూసి ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాలను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడి తరగతి గదులు, విద్యార్థుల హాజరు, బోధన విధానం మరియు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. చిన్నారులతో మాట్లాడి వారికి పాఠాలు ఎలా బోధిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే మంచి విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గుండు సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం మరియు ప్రభుత్వ గిరిజన మోడల్ ప్రాథమిక పాఠశాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు, పోషకాహారం పంపిణీ విధానం, పిల్లల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని వంటగది, స్టోర్ రూమ్, త్రాగునీటి సదుపాయం, పరిశుభ్రత పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, గుడ్లు మరియు ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి గుడ్ల పరిమాణాన్ని పరిశీలించారు. పిల్లలకు అందించే పోషకాహారం మెనూ ప్రకారం సమయానికి అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, ఆటపాటల ద్వారా బోధన విధానాన్ని కూడా పరిశీలించారు. పిల్లలకు పోషకాహారం నాణ్యంగా, పరిశుభ్రంగా అందేలా, కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.









ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి, వైద్యులు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, ఉపాధ్యాయులు విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## తమిళ అమ్మాయి కొరియా టూర్..

**మేడ్ ఇన్ కొరియా ట్రైలర్ విడుదల**




మీకు అత్యంత సన్నిహితులైన వ్యక్తులే మీ మనసుని ఎక్కువగా పరీక్షిస్తారంటూ తన కలల ప్రపంచంలోని పరిస్థితుల గురించి పంచుకుంటోంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. చిన్న గ్రామంలో కలలు కంటూ.. ట్రైన్ ఎక్కైనా కొరియా వెళ్తానంటూ మొదలైన తన ప్రయాణం ఎలా సాగిందో తెలియాలంటే 'మేడ్ ఇన్ కొరియా' చూడాల్సిందే. క్రాస్ కల్చర్ డ్రామా నేపథ్యంలో ఈ చిత్రాన్ని రా.కార్తిక్ తెరకెక్కించారు. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్స్‌లో భాగంగా రూపొందిన ఈ సినిమా ఈ నెల 12 నుంచి ప్రసారం కానుంది. ఈ సందర్భంగా అధికారిక ట్రైలర్‌ను ఆవిష్కరించింది నెట్‌ఫ్లిక్స్. 'కొన్నిసార్లు మీరు ఊహించని వ్యక్తుల నుంచి ప్రేమని పొందుతారు.. కొరియా పట్ల నాకున్న ప్రేమ నన్ను నేను తెలుసుకునేలా చేసింది' లాంటి ఆసక్తికరమైన డైలాగులు.. కొరియాలో ఎదురైన చేదు అనుభవాల ప్రియాంక సన్నివేశాలతో ఆకట్టుకునేలా ఉందీ ట్రైలర్. ఈ సినిమాలో దక్షిణ కొరియా నటుడు పార్క్ హై జిన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు. ఓ తమిళ అమ్మాయి కొరియా వెళ్లిన నేపథ్యంతో రూపొందిందీ చిత్రం.

## హోటల్‌లో అమ్మాయిలతో పాక్ క్రికెటర్ అసభ్య ప్రవర్తన!




పాకిస్థాన్ క్రికెట్ జట్టును వివాదాలు వెంటాడుతూనే ఉన్నాయి. అటు మైదానం లో వరుస పరాజయాలు, ఇటు మైదానం బయట ఆటగాళ్ల క్రమశిక్షణా రాహిత్యం ఆ దేశ క్రికెట్ బోర్డును ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. తాజాగా ఒక ఆటగాడి అసభ్య ప్రవర్తనకు సంబంధించిన వార్త సంచలనం సృష్టిస్తోంది. ప్రపంచ కప్ ప్రదర్శన కంటే కూడా ఇప్పుడు ఒక వివాదాస్పద ఘటన పాకిస్థాన్ క్రికెట్ పరువును బజారున పడేసింది. టీ20 ప్రపంచ కప్ సూపర్-8 దశలో భాగంగా శ్రీలంకలోని కాండీలో పాక్ జట్టు బస చేసింది. ఆ సమయంలో ఒక గుర్తు తెలియని పాక్ క్రికెటర్, హోటల్‌లోని మహిళా హౌస్ కీపింగ్ సిబ్బందితో అత్యంత అనుచితంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వచ్చాయి.

బాధితురాలు వెంటనే అప్రమత్తమై అలారం మోగించడంతో హోటల్ యాజమాన్యం జోక్యం చేసుకుంది. ఈ విషయం తీవ్రరూపం దాల్చడంతో హోటల్ సీనియర్ అధికారులు కఠిన చర్యల కోసం పట్టుబట్టారు. అయితే, టీమ్ మేనేజర్ నవీద్ చీమా మధ్యవర్తిత్వం వహించి హోటల్ వర్గాలకు క్షమాపణలు చెప్పారు. ఆ ఆటగాడికి భారీ జరిమానా విధించి, ప్రస్తుతానికి విషయాన్ని బయటకు పొక్కకుండా మేనేజ్ చేశారు. కానీ, పీసీబీ ఈ కేసును ఇంకా క్లోజ్ చేయలేదని సమాచారం. టీ20 ప్రపంచకప్‌లో జట్టు వైఫల్యాలు, బోర్డు తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాలు పాక్ క్రికెట్‌ను పీకల్లోతు కష్టాల్లోకి నెట్టాయి. ప్రపంచకప్‌లో పేలవ ప్రదర్శన, ముఖ్యంగా భారత్ చేతిలో ఓటమిని పీసీబీ సీరియస్‌గా తీసుకుంది. దీనికి బాధ్యతగా ప్రతి ఆటగాడికి రూ.50 లక్షల (పాక్ రూపాయలు) భారీ జరిమానా విధించినట్లు నివేదికలు చెబుతున్నాయి.బంగ్లాదేశ్‌తో జరగాల్సిన వన్డే సిరీస్ కోసం ప్రకటించిన జట్టులో బాబర్ అజామ్, సైమ్ అయూబ్ వంటి కీలక ఆటగాళ్లను తొలగించడం పెను దుమారం రేపుతోంది. టీ20 వైఫల్యానికి వన్డే జట్టు నుండి వారిని తప్పించడాన్ని అభిమానులు తప్పుబడుతున్నారు. మరోవైపు ఇరాన్, యూఎస్-ఇజ్రాయిల్ మధ్య నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల వల్ల బంగ్లాదేశ్ పర్యటన పూర్తిగా రద్దయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

.

# ఫాంటసీ టచ్‌తో వృషకర్మ..గ్లింప్స్ విడుదల

'తండేల్' విజయం తర్వాత కథానాయకుడు నాగచైతన్య నుంచి రానున్న సినిమా 'వృషకర్మ'. కార్తీక్ దండు దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఇది రానుంది. తాజాగా దీని గ్లింప్స్‌ను విడుదల చేశారు. చైతూ ఈ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌లో అర్జున్ అనే నిధి అన్వేషకుడిగా కనిపించారు. ఆయనకు జోడీగా మీనాక్షి చౌదరి నటించారు. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ







క్రియేషన్స్‌తో పాటు సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై నిర్మాతలు బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ మరియు సుకుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దర్శకుడు కార్తీక్ వర్మ దండు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సినిమా అనౌన్స్ అయినప్పటి నుంచే 'వృషకర్మ'పై సినీప్రియుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన గ్లింప్స్ ఆ ఆసక్తిని మరింత పెంచింది. ఈ గ్లింప్స్ చూస్తే సినిమా హారర్ థ్రిల్లర్‌తో పాటు సోషియో ఫాంటసీ అంశాల మేళవింపుగా రూపొందుతున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. విడుదలైన గ్లింప్స్‌లో మొదటి నుంచే ఒక మిస్టీరియస్ వాతావరణాన్ని క్రియేట్ చేశారు. చీకటి సన్నివేశాలు, భయానకమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, అర్థం కాని సంఘటనలు ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచేలా ఉన్నాయి. ముఖ్యంగా నాగ చైతన్య పాత్ర చాలా సీరియస్, ఇంటెన్స్‌గా కనిపించడం ఆసక్తికరంగా మారింది. భయానక ఘటనల మధ్య జరిగే కథలో ఆయన పాత్ర కీలకంగా ఉండబోతుందని గ్లింప్స్ సూచిస్తోంది. సినిమా కథలో గ్రామీణ నేపథ్యంలో జరిగే కొన్ని రహస్య సంఘటనలు, వాటి వెనుక ఉన్న శక్తులు, వాటిని ఎదుర్కొనే హీరో ప్రయాణం ప్రధానంగా ఉండొచ్చని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. హారర్ అంశాలకు తోడు సామాజిక సందేశం కూడా ఉండేలా దర్శకుడు కథను తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. హీరోయిన్ మీనాక్షి చౌదరి పాత్ర కూడా కథలో ప్రాధాన్యత కలిగి ఉంటుందని సమాచారం. విజువల్స్, టెక్నికల్ వాల్యూస్, మ్యూజిక్ అన్నీ కలిసి ఈ సినిమాను ఒక కొత్త అనుభూతిగా మార్చేలా కనిపిస్తున్నాయి. ఇప్పటికే గ్లింప్స్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. చాలా మంది అభిమానులు ఈసారి నాగ చైతన్య ఖచ్చితంగా ఒక బిగ్ హిట్ అందుకుంటాడు అని కామెంట్లు చేస్తున్నారు. ఇటీవల విభిన్న కథలతో ముందుకు వస్తున్న నాగ చైతన్య, 'వృషకర్మ'తో మరో కొత్త ప్రయోగం చేయబోతున్నాడని చెప్పొచ్చు. మొత్తానికి, భయానక వాతావరణం, థ్రిల్లింగ్ అంశాలు, ఫాంటసీ టచ్‌తో 'వృషకర్మ' ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. గ్లింప్స్‌తోనే ఈ సినిమా మీద అంచనాలు భారీగా పెరిగాయి. ఇక పూర్తి కథ ఎలా ఉండబోతుందో తెలుసుకోవాలంటే సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే.

# ఎట్టకేలకు ఓటిటిలోకి ..భర్తమహాశయులకు విజ్ఞప్తి

మాస్ మహారాజ రవితేజ నటించిన చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా రిలీజ్ అయి ప్రేక్షకుల నుంచి ఓ మాదిరి స్పందన అందుకుంది. అయితే ఈ సినిమా ఇప్పటి వరకు ఓటిటి స్ట్రీమింగ్ మాత్రం కాలేదు. సాధారణంగా థియేటర్ విడుదలైన సినిమాలు 4 నుంచి 6 వారాల్లో ఓటిటిలోకి వస్తాయి. అయితే







'భర్త మహాశయులకు విజ్ఞప్తి' విషయంలో స్ట్రీమింగ్ కాలేదు. ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను ప్రముఖ ఓటిటి ఎ÷-లాట్‌ఫామ్ జీ 5 కొనుగోలు చేసింది. ఆ మధ్య స్ట్రీమింగ్ చేస్తున్నట్టు ప్రకటించారు కానీ అనుకోని కారణాల వలన వాయిదా వేశారు. అనేక మార్లు ఓటీటీ స్ట్రీమింగ్ వాయిదా వేసిన ఈ సినిమా మొత్తానికి ఓటీటీ రిలీజ్ డేట్ లాక్ చేసుకుంది. ఈ సినిమాను ఈ నెల 13 నుంచి స్ట్రీమింగ్‌కు తీసుకురాబోతున్నారు. థియేటర్ రిలీజ్‌కు సుమారు 59 రోజుల తర్వాత ఓటిటిలో స్ట్రీమింగ్‌కు రానుండటం గమనార్హం. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం ఈ ఎక్కువ క్షి విండోకి మధ్యలో ఎదురైన కొన్ని ఆర్థిక సమస్యలే కారణమని తెలుస్తోంది. అయితే ఈ విషయంపై చిత్ర బృందం లేదా ఓటిటి ఎ÷-లాట్‌ఫామ్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మరి ఈ సారైనా ఓటీటీ స్ట్రీమింగ్ కు వస్తుందో లేదా మరోసారి వాయిదా వేస్తారో మరికొద్ది రోజుల్లో తెలుస్తుంది. మరి ఓటిటిలో విడుదలైన తర్వాత ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన అందుకుంటుందో చూడాలి.

## నూతన ఆర్ డి ఓ ను కలిసిన టీఎన్జీవోస్ నాయకులు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 5/అక్షరంన్యూస్: నూతనంగా బాధ్యతలు స్వీ కరించిన ఎల్లారెడ్డి ఆర్ డి ఓ ఆర్ ప్రభాకర్ ను టీఎన్జీవోస్ (తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం) ఎల్లారెడ్డి యూనిట్ స భ్యులుగురువారం మర్యాదపూర్వకంగా క లిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భం గా టీఎన్జీవోస్ అధ్యక్షుడు మహిపాల్ కార్య దర్శి ఈ శరన్ కుమార్ సమక్షంలో ఆర్డిఓ ను శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారుఈసందర్భంగావారు మాట్లా డుతూప్రభుత్వఉద్యోగులతో సమన్వయం కలిగిప్రజలకుమెరుగైనసేవలుఅందించేం దుకు కలిసి పనిచేయాలని చర్చించారు ఈ కార్యక్రమంలో కోశాధికారి యు రవీందర్ ఉ పాధ్యక్షులు రాజాగౌడ్ శ్రీకాంత్ మహిళా ఉ పాధ్యక్షురాలు జీ వసంతలక్ష్మిమహిళా సం యుక్త కార్యదర్శిడిస్వాతిశంకరయ్య తదిత రులు పాల్గొన్నారు.

## మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కు సన్మా నించిన కిరాణావర్తక సంఘం నాయకులు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 5/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మున్సిపల్ నూత న చైర్మన్ పద్మ శ్రీకాంత్ 8 వ వార్డు కౌన్సిల ర్ సిద్ధిశ్రీధర్ గుప్తాలనువర్తకసంఘం నాయ కులు గురువారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వర్తక సంఘం అధ్యక్షుడు పూసల సత్యం మాట్లాడుతూ ఎల్లారెడ్డి ప ట్టణాన్ని మరింత సుందరంగా అభివృద్ధి చెందేలా కృషి చేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఓర విటల్ ప్రదీప్ చెన్న శ్రీకర్ సయ్యద్ మీర్ పత్తి మల్లేష్ తదితరు లు పాల్గొన్నారు.

## రాత్రిపూట సరిగ్గా నిద్ర పట్టడం లేదా.. వీటిని తింటే మేలు చేస్తాయి..



ప్రస్తుత కాలంలో సహజంగా నిద్రపోవడం చాలా కష్టతరంగా మారిందని చెప్పవచ్చు. ఒత్తిడి, ఫోన్ లను ఎక్కువగా ఉపయోగించడం, శరీరానికి తగినంత శ్రమ లేకపోవడం వంటి కారణాల వల్ల నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారని చెప్పవచ్చు. అయితే వీటితో పాటు మధ్యాహ్నం తీసుకునే ఆహారం కూడా రాత్రిపూట నిద్రపై ప్రభావాన్ని చూపిస్తుందని వైద్యులు చెబుతున్నారు. మధ్యాహ్నం సమయంలో కొన్ని ఆహారాలను సరైన పద్ధతిలో తీసుకోవడం వల్ల శరీరం సహజ నిద్రా విధానాలకు ఇవి మద్దతు ఇస్తాయని వైద్యులు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల నిద్ర నాణ్యత కూడా పెరుగుతుందని వారు తెలియజేస్తున్నారు. రాత్రి నిద్రకు సహాయం చేసే కొన్ని రకాల సూపర్ ఫుడ్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### బాదంపప్పు, అరటి పండ్లు..

గాఢ నిద్ర కోసం తీసుకోదగిన వాటిల్లో బాదంపప్పు ఒకటి. దీనిలో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది మెరుగైన నిద్రకు, విశ్రాంతికి తోడ్పడే ఖనిజం. సాయంత్రం 5 నుండి 7 గంటల సమయంలో నానబెట్టి తొక్క తీసిన బాదంపప్పును తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల రాత్రి సమయంలో మేల్కొనడం తగ్గడంతో పాటు నాణ్యమైన నిద్రను సొంతం చేసుకోవచ్చు. అరటిపండ్లు కూడా నిద్రపోవడానికి సహాయం చేస్తాయని చెప్పవచ్చు. అరటిపండ్లల్లో పొటాషియం, మెగ్నీషియం, ట్రిప్టోఫాన్ వంటి పోషకాలు కలిసి ఉంటాయి. అరటిపండును తీసుకోవడం వల్ల నిద్ర చక్రాలను నియంత్రించే మెలటోనిన్ హార్మోన్ ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. భోజనం తరువాత లేదా రాత్రి భోజనం తరువాత అరటిపండును తీసుకోవడం వల్ల తగినంత విశ్రాంతిని పొందవచ్చు. ఇక నిద్రపోయే ముందు గోరు వెచ్చని పాలల్లో పసుపు కలిపి తీసుకోవడం వల్ల సహజంగా ప్రశాంతమైన నిద్రను సొంతం చేసుకోవచ్చు. ఇందులో చిటికెడు జాజికాయ పొడిని కలిపి తీసుకోవడం వల్ల తక్కువ నిద్ర ఉన్న వారికి ప్రయోజనకరంగా ఉంటుంది.

### చెర్రీలు..

అదే విధంగా నిద్రకు ఉపయోగపడే మరో ఆహారం చెర్రీలు. ఇవి శరీరాన్ని చల్లబరిచే శక్తిని కలిగి ఉంటాయి. నిద్రకు భంగం కలిగించే అసమతుల్యతలను తగ్గించడంలో ఇవి సహాయపడతాయి. వీటిని తీసుకోవడం వల్ల మెలటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. సాయంత్రం సమయంలో తాజా చెర్రీపండ్లను తీసుకోవడం వల్ల రాత్రి సమయంలో సహజంగా నిద్ర వస్తుందని వైద్యులు తెలియజేస్తున్నారు. ఇటువంటి ఆహారాలను తీసుకుంటూనే జీవనశైలిలో మార్పులు కూడా చేసుకోవాలి. రాత్రిపూట స్క్రీన్ వాడకాన్ని తగ్గించడం, కెఫిన్ ను తక్కువగా తీసుకోవడం, రాత్రి సమయంలో ఆలస్యంగా భారీ భోజనాలు చేయడాన్ని తగ్గించడం, ఒత్తిడిని అదుపులో ఉంచుకోవడం వంటి వాటిని పాటించడం వల్ల సహజంగా నిద్రను సొంతం చేసుకోవచ్చు. అలాగే ఒకే సమయానికి నిద్రించడం, మేల్కొవడం వంటి వాటిని అలవాటు చేసుకోవాలి. ఇలా తగిన ఆహారాన్ని తీసుకుంటూ, చక్కటి జీవనశైలిని పాటించడం వల్ల నిద్ర సమస్యల నుండి సహజంగా బయటపడవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

## ఎండా కాలంలో ఈ తప్పులు చేస్తే.. ముప్పు తప్పదు




వేసవి కాలం వచ్చేసింది.. రోజు రోజుకీ ఉష్ణోగ్రతలు పెరిగి పోతున్నాయి. ఉదయం 7 గంటల నుంచే సూర్యుడి ప్రతాపం మొదలవుతోంది. ఉదయం 9 గంటలు దాటిన తర్వాత బయట కొద్ది దూరం నడిస్తే చాలు.. చెమటతో తడిసి ముద్దవుతున్నారు. వేసవి కాలంలో ఆరోగ్యం విషయంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా తీవ్ర ప్రభావం పడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. చాలా మంది తెలియకుండా చేసే చిన్న చిన్న తప్పులే ముప్పవుతాయి. అందుకే వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకుందాం.

1. మంచినీరు:

ఎండా కాలంలో నీళ్లకు మించిన ఔషధం ఏదీ లేదని అంటారు. వీలైనంత వరకు బాడీ హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలంటే ఎక్కువ నీరు తాగాలి. కనీసం రోజుకు 4 లీటర్లు మంచినీరు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. వేసవి కాలంలో దాహం వేసినా వేయకపోయినా గంటకోసారి గ్లాసు నీళ్లు తాగడం అలవాటు చేసుకోవాలి. బయటకు వెళ్లినప్పుడు తప్పకుండా వాటర్ బాటిల్ వెంట తీసుకెళ్లాలి.

2. చలువ పదార్థాలు:

వేసవి కాలంలో సబ్జా, బార్లీ గింజలు నీటిలో కలుపుకుని తాగితే శరీరానికి చల్లదనాన్ని అందిస్తాయి. రాగి అంబలి, నిమ్మ రసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, చెరకు రసం వంటివి రోజుకు కనీసం 2–3 సార్లు తీసుకోవాలి. ఇవి శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్లను అందిస్తాయి. బయట ఎండలో తిరిగి రాగానే ఐస్ కోల్డ్ వాటర్ లేదా ఫ్రిజ్ నీళ్లు తాగకూడదు. దీనివల్ల శరీర ఉష్ణోగ్రతలో మార్పు వస్తుంది.

3. ఆహారపు అలవాట్లు:

ఎండలో మసాలాలు ఎక్కువగా ఉండే ఆహారం, వేపుళ్లు, కెఫిన్(కాఫీ, టీ) ఎక్కువగా తీసుకోవడం మానుకుంటే చాలా మంచిది. సొరకాయ, బీరకాయ, పొట్లకాయ, దోసకాయ, కీరా వంటి నీటి శాతం అధికంగా ఉండే కూరగాయలు భోజనంలో చేర్చుకోవాలి. మధ్యాహ్నం భోజనంలో సాధ్యమైనంత వరకు పెరుగు లేదా మజ్జిగ తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కడుపులో చల్లగా ఉంటుంది.

4. కళ్ల రక్షణ:

బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా సన్‌గ్లాసెస్ ధరించాలి. కళ్లు అలసిపోయినట్లు అనిపిస్తే, చల్లటి నీటితో కళ్లను కడుక్కోవాలి. కీరా ముక్కలు కళ్లపై కొద్దిసేపు ఉంచుకుంటే రిలీఫ్‌గా ఉంటుంది. శరీరానికి వదులుగా ఉండే దుస్తులు ధరించాలి.

5. ఎండలో వ్యాయామం వద్దు:

ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు(ఉదయం 8 గంటల తర్వాత) ఆరుబయట వ్యాయామం చేయకూడదు. సాధ్యమైనంత వరకు తెల్లవారుజామున లేదా సాయంత్రం వేళల్లోనే వాకింగ్ లేదా వ్యాయామం చేయాలి. వేడి ఎక్కువగా ఉన్నప్పుడు బయట వ్యాయామం చేస్తే ఆరోగ్యం దెబ్బతింటుంది.

# ఈ చిన్న టెస్టు చేస్తే మీరు కొన్న బెల్లంలో కల్తీ జరిగిందా, లేదా సులభంగా తెలుసుకోవచ్చు..!



చాలా మంది ఇండ్లల్లో ఎక్కువగా ఉపయోగించే పదార్థాల్లో బెల్లం కూడా ఒకటి. తీపి పదార్థాల తయారీలో, ఆయుర్వేద పానీయాల తయారీలో దీనిని ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు. బెల్లాన్ని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. శరీరానికి కావల్సిన శక్తి లభిస్తుంది. శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చాలా మంది చక్కెరకు బదులుగా బెల్లాన్ని ఉపయోగిస్తూ ఉంటారు. దీంతో దీని వాడకం ఎక్కువయ్యిందని చెప్పవచ్చు. బెల్లం వాడకం ఎక్కువవడం వల్ల బెల్లం కల్తీ సమస్య కూడా పెరుగుతోంది. బెల్లం తయారీలో చక్కెర పొడి, చాక్ పొడి, బేకింగ్ సోడా వంటి వాటిని ఉపయోగిస్తున్నారు. దీని వల్ల బెల్లం మంచి రంగులో కనిపించడంతో పాటు మృదువుగా, బరువుగా ఉంటుంది.

### టెస్టు ఇలా చేయాలి..

బేకింగ్ సోడా వంటి పదార్థాలు వెంటనే బయటకు కనిపించకపోయినా బెల్లం నాణ్యత, సహజ గుణాలు తగ్గిపోతాయి. ఇటువంటి కల్తీ బెల్లాన్ని వాడడం వల్ల జీర్ణక్రియపై చెడు ప్రభావం ఉంటుంది. పోషక విలువలు తగ్గుతాయి. బెల్లం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తగ్గుతాయి. అయితే ఒక చిన్న ఇంటి పరీక్షను ఉపయోగించి బెల్లం నాణ్యతను, బెల్లంలో బేకింగ్ సోడా ఉందా లేదా అనే విషయాన్ని సులభంగా తెలుసుకోవచ్చు. ఈ పరీక్ష చేయడానికి గాను ముందుగా కొద్దిగా బెల్లాన్ని తీసుకుని మెత్తగా చేయాలి. దాదాపు పావు టీ స్పూన్ బెల్లాన్ని ఒక చిన్న గ్లాస్ లో తీసుకోవాలి. తరువాత ఇందులో 3 ఎమ్ఎల్ హైడ్రోక్లోరిక్ యాసిడ్ వేయాలి. తరువాత జరిగే ప్రతిచర్యను గమనించాలి. బుడగలు రాకపోతే బెల్లం స్వచ్ఛమైనది అని అర్థం. ఒకవేళ బుడగలు వస్తే బెల్లం కల్తీది అని అర్థం.

### FSSAI లైసెన్స్ నంబర్ ముఖ్యం..

బెల్లంలో సోడియం బైకార్బోనేట్( బేకింగ్ సోడా) ఉంటే అది హైడ్రోక్లోరిక్ యాసిడ్ తో కలిసి ప్రతిచర్యగా కార్బన్ డై యాక్సైడ్ ను విడుదల చేస్తుంది. ఈ గ్యాస్ కారణంగా బుడగలు ఏర్పడతాయి. ఇది బెల్లం కల్తీని తెలియజేస్తుంది. ఈ చిన్న పరీక్ష ద్వారా బెల్లం నాణ్యతను తెలుసుకోవచ్చు. కల్తీ బెల్లాన్ని వాడడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. కనుక బెల్లం కొనే ముందు కొన్ని సూచనలను పాటించాలి. బెల్లం ప్యాకెట్ పై FSSAI లైసెన్స్ నంబర్ ఉందో లేదో చూసుకోవాలి. చాలా ప్రకాశవంతంగా, మెరిసే బెల్లాన్ని కొనకూడదు. నమ్మకమైన బ్రాండ్స్ లేదా విక్రేతల ద్వారా వద్ద మాత్రమే కొనుగోలు చేయాలి. కొద్దిగా గోధుమరంగు లేదా గాఢ రంగు బెల్లం తీసుకోవడం మంచిది. అలాగే తక్కువ ధరకు లభిస్తుంది కదా అని బెల్లాన్ని కొనకూడదు. తక్కువ ధరకు లభించే బెల్లాన్ని జాగ్రత్తగా చూసి కొనాలి. ఇక బెల్లంలో కల్తీ ఉందని అనిపిస్తే FSSAI ఆన్‌లైన్ కంప్లైంట్ పోర్టల్ ద్వారా, FSSAIమొబైల్ యాప్ ద్వారా లేదా స్థానిక ఫుడ్ సేఫ్టీ విభాగానికి ఫిర్యాదు చేయవచ్చు. కల్తీ ఉన్న బెల్లాన్ని కొనుగోలు చేసి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి బదులుగా అనారోగ్యానికి గురి కావాల్సి వస్తుంది. కనుక బెల్లం కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్త వహించడం చాలా అవసరం.

# థైరాయిడ్ చిక్కులకు.. రోబోటిక్ పరిష్కారం



జీవక్రియలు, హృదయ స్పందనను థైరాయిడ్ హార్మోన్ నియంత్రిస్తుంది. థైరాయిడ్ గ్రంథికి జబ్బు చేస్తే.. మనిషి మనిషిలా ఉండడు. ఆహారం, అలవాట్లు, జీవనశైలి వల్ల థైరాయిడ్ సమస్యలు పెరుగుతున్నాయి. ఆ థైరాయిడ్‌ని కణితులు కప్పేస్తున్నాయి. వాటి తొలగింపు ఒకప్పుడు ప్రహసనం మాత్రమే కాదు ప్రమాదంగానూ ఉండేది. థైరాయిడ్ గ్రంథిలో కణితుల తొలగింపు చికిత్సలో రోబోటిక్ సర్జరీలు మెరుగైన ఫలితాలు ఇస్తున్నాయి. రోబోటిక్ సర్జరీలో థైరాయిడ్ కణితులను ఎలా తొలగిస్తారు? ఓపెన్ సర్జరీతో పోలిస్తే రోబోటిక్ సర్జరీ వల్ల కలిగే ప్రయోజనాలేమిటో నేటి ఊపిరిలో తెలుసుకుందాం. ఒకప్పుడు ఓపెన్ సర్జరీ కోసం రోగి శరీరంపై పెద్ద పరిమాణంలో కోత పెట్టాల్సి వచ్చేది. అందువల్ల రక్తస్రావం అధికంగా జరిగేది. శరీరంపై పెద్ద గాయం చేయాల్సి వచ్చేది. అంతర అవయవాల్లోనూ గాయం అయ్యేది. ఈ విధానంలో నొప్పి కూడా ఎక్కువే. గాటు పెట్టిన చోట కుట్లు వేసి మూసివేయాల్సి ఉంటుంది. ఆ కుట్లు ఆరడానికి కొంత కాలం పట్టేది. రోగి కోలుకునేదాక దవాఖానలో ఉండాల్సి వచ్చేది. సర్జరీ కోసం చేసిన గాయం కొందరిలో ఇన్‌ఫెక్షన్‌కు దారితీసేది. ఇది కూడా ప్రమాదకరమైనదే. రోగం నయమైనా గాయం మానడానికి కొంతకాలం పట్టేది. సుదీర్ఘమైన విధానం కావడం వల్ల రోగి కోలుకోవడానికి చాలాకాలం పడుతుంది. వైద్యరంగంలో ఆధునిక సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందడం వల్ల శస్త్రచికిత్సా పద్ధతుల్లోనూ పెను మార్పులు వచ్చాయి. ఓపెన్ సర్జరీకి ప్రత్యామ్నాయంగా ల్యాపరోస్కోపిక్ సర్జరీ వచ్చింది. ల్యాపరోస్కోపిక్ పద్ధతిలో శరీరంపై పెద్ద పరిమాణంలో కోత పెట్టాల్సిన అవసరం తప్పింది. చిన్న రంధ్రాలు చేసి, వాటి ద్వారా శరీరంలోపల రోగం బారినపడిన అవయవానికి సర్జరీ చేస్తారు. ఈ ల్యాపరోస్కోపిక్ పద్ధతిలో ఓపెన్ సర్జరీలో చేసినట్టుగా చేతివేళ్లతో సులభంగా సర్జరీ చేయలేరు. ల్యాపరోస్కోపి పరికరాలకు చేతివేళ్లకు ఉన్న సౌలభ్యం ఉండదు. కాబట్టి అన్ని రకాల శస్త్రచికిత్సలను ల్యాపరోస్కోపిక్ పద్ధతిలో చేయడం సాధ్యం కావట్లేదు. ఇరుకుగా, సున్నితమైన అవయవాలు, శరీర భాగాల్లో (గొంతు, ఛాతీలోపల, ఊపిరితిత్తులు, గుండె పక్కన) సమస్య ఉంటే ల్యాపరోస్కోపిక్ సర్జరీ చేయడం కష్టం. కాబట్టి ఆ అవయవాలకు సులభంగా చికిత్స చేయడానికి రోబోటిక్ సర్జరీ అందుబాటులోకి వచ్చింది.

### రోబోటిక్ సర్జరీ అంటే ఏమిటి ?

రోబోటిక్ సర్జరీలు అందుబాటులోకి వచ్చి దశాబ్దానికిపైగానే అయింది. మొదట్లో ఖరీదు ఎక్కువగా ఉండేది. మల్టిపుల్ రోబోలు అందుబాటులోకి వచ్చాక రోబోటిక్ సర్జరీల ఖర్చు తగ్గి, మెరుగైన ఫలితాలు పొందే అవకాశం వచ్చింది. రోబోటిక్ టెక్నాలజీ సహాయంతో శస్త్రచికిత్స నిర్వహించడం ఈ విధానం ప్రత్యేకత. ఇందులో సాధారణంగా మనదేశంలో తయారైన మంత్ర-3.0 వంటి ఆధునిక యంత్ర ాలను ఉపయోగిస్తారు. శస్త్రచికిత్స చేసే వైద్యనిపుణులు ఒక కన్సోల్ వద్ద కూర్చొని, యంత్రా నికి అనుసంధానించిన సూక్ష్మ పరికరాల ద్వారా అత్యంత కచ్చితత్వంతో ఆపరేషన్ చేస్తారు. ఇరుకైన, సున్నితమైన భాగాలైన గొంతు, ఛాతీ, ఊపిరితిత్తులలో, గుండె పక్కన సర్జరీ చేయాల్సివస్తే వైద్యులు రోబోటిక్ సర్జరీనే ఎంచుకుంటున్నారు.

### థైరాయిడ్ ట్యూమర్స్‌ని తొలగించడానికి రోబోటిక్ సర్జరీ ఎలా ఉపయోగపడుతుంది?


థైరాయిడ్ ఒక ముఖ్యమైన గ్రంథి. ఇది మెడ భాగంలో ఉంటుంది. ఈ గ్రంథిలో గడ్డలు (నోడ్యుల్స్), క్యాన్సర్, లేదా హార్మోన్ అసమతుల్యత ఉన్నప్పుడు సర్జరీ అవసరం ఏర్పడుతుంది. ఈ సమస్యలు మహిళల్లో ఎక్కువగా వస్తాయి. వీటికి సాధారణ పద్ధతిలో ఓపెన్ సర్జరీ చేస్తే గొంతుపైన పెద్ద గాటు పెట్టాల్సి వస్తుంది. సర్జరీ తర్వాత అక్కడ ఒక మచ్చ ఏర్పడుతుంది. తర్వాత కాలంలో ఆ మచ్చ ఇబ్బందికరంగా కనిపిస్తుంది. గొంతు భాగంలో స్వరపేటికకు సంబంధించిన అతి సున్నితమైన నరాలు ఉంటాయి. ఓపెన్ సర్జరీ చేసేటప్పుడు వాటిని స్పష్టంగా చూడలేం. కాబట్టి ఒక్కోసారి ఆ నరాలు దెబ్బతింటే మాటపడిపోవచ్చు. స్వరం మారిపోయే ప్రమాదమూ ఉంది. ఈ సమస్యలు తప్పించేందుకు రోబోటిక్ సర్జరీ ఉపయోగపడుతుంది.

### రోబోటిక్ సర్జరీలో థైరాయిడ్ గడ్డలను ఎలా తొలగిస్తారు?

రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీలో రోబోటిక్ పోర్ట్స్ టైటానియం (సన్నటి పైప్)ను నోరు లేదా చంకలో నుంచి లోపలికి పంపిస్తారు. ఈ పైపులు రోబోటిక్ పరికరాలు థైరాయిడ్ గడ్డలు ఉన్న ప్రదేశానికి నేరుగా దారులేస్తాయి. ఈ విధంగా చేయడాన్ని వైద్య పరిభాషలో ర్యాబిట్ పద్ధతి అంటారు. రోబోటిక్ పోర్ట్స్‌లోకి అతిచిన్న కెమెరా, రోబోటిక్ పరికరాలను ప్రవేశపెడతారు. కెమెరా సహాయంతో అంతర అవయవాలను కంప్యూటర్ మానిటర్‌లో చూస్తూ రోబోటిక్ పరికరాలతో థైరాయిడ్ గడ్డలను తొలగిస్తారు. ఈ చికిత్సా పద్ధతిని 'స్కార్ ఫ్రీ థైరాయిడ్ ఎక్టమీ' అంటారు. ఈ స్కార్ ఫ్రీ థైరాయిడ్ ఎక్టమీ పద్ధతిన థైరాయిడ్ గడ్డలు (నోడ్యుల్స్), గయటర్‌ను తొలగించవచ్చు. రోబోటిక్ సర్జరీలో 8 సెం.మీ. నుంచి 10 సెం.మీ. లోపు ఉండే గడ్డలు తొలగించడానికి మాత్రమే సాధ్యమవుతుంది. గడ్డల పరిమాణం 10 సెం.మీ. దాటితే ఓపెన్ సర్జరీతోనే తొలగించాల్సి ఉంటుంది. థైరాయిడ్ గడ్డలే కాకుండా మెడలో, గొంతులో ఏర్పడిన ఇతర గడ్డలను సైతం ఈ పద్ధతిలో తొలగించవచ్చు. థైరాయిడ్ క్యాన్సర్ గడ్డలను రోబోటిక్ సర్జరీ ద్వారా తొలగించే అంశం ఇంకా పరిశోధన దశలోనే ఉంది.

### స్కార్ ఫ్రీ థైరాయిడ్ ఎక్టమీ వల్ల కలిగే ప్రయోజనాలు

రోబోటిక్ సర్జరీ 'స్కార్ ఫ్రీ థైరాయిడ్ ఎక్టమీ' చికిత్సలో రక్తస్రావం తక్కువ
ఓపెన్ సర్జరీతో పోలిస్తే నొప్పి తీవ్రత కూడా తక్కువే
సర్జరీ చేసిన ఒక రోజు తర్వాత డిశ్చార్జ్ అవ్వొచ్చు
మెడపై గాటు పెట్టరు. కాబట్టి మచ్చ ఏర్పడదు
మెడపై గాటు ఉండదు కాబట్టి వివాహం కాని యువతుల సౌందర్యానికి స్కార్ ఫ్రీ థైరాయిడ్ ఎక్టమీ మేలైన ఎంపిక
రోగి తొందరగా కోలుకుంటాడు.
ఓపెన్ సర్జరీలో మెడపై గాయం మానడానికి ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి రోగి కోలుకోవడానికి ఎక్కువ కాలం పడుతుంది.
రోబోటిక్ సర్జరీతో లాభాలు
రోబోటిక్‌లో డిగ్రీ ఆఫ్ మూవ్‌మెంట్ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల చేతి వేళ్ల వంటి రోబో ఆర్మ్స్‌ని 360 డిగ్రీల్లో తిప్పుతూ సులభంగా సర్జరీ చేయవచ్చు.
ఎక్కువ సమయం పట్టే క్లిష్టమైన సర్జరీలో రోబోటిక్ పద్ధతి ఎంతో ఉపయోగపడుతుంది.
సర్జరీని ఎలాంటి అవరోధాలు లేకుండా కచ్చితత్వంతో చేయవచ్చు.
ఇతర అవయవాలు లేదా కణాలు దెబ్బతినకుండా వ్యాధినే లక్ష్యంగా చేసుకుని సర్జరీ చేయవచ్చు.
ల్యాపరోస్కోపిక్ సర్జరీలో అంతర అవయవాలు స్క్రీన్‌పై టూ డైమెన్షన్ (టూడీ)లో కనిపిస్తాయి. రోబో పద్ధతిలో శరీరంలోని అవయవ భాగాలు త్రీ డైమెన్షన్ (త్రీడీ)లో కనిపిస్తాయి. సర్జరీ చేయాల్సిన భాగం టూడీ కంటే త్రీడీలో స్పష్టంగా కనిపిస్తుంది. కాబట్టి పార్‌లాక్స్ ఎర్రర్స్‌ని తేలికగా అధిగమించవచ్చు.
కొన్ని సందర్భాలలో ల్యాపరోస్కోపి ద్వారా సర్జరీ సఫలం కాకపోతే వెంటనే ఓపెన్ సర్జరీ చేస్తారు. రోబోటిక్ పద్ధతిలో ఆ విధంగా మార్చాల్సిన అవసరం చాలా తక్కువగా ఉంటుంది.
5–8 చదరపు మిల్లీ మీటర్ల పరిమాణంలో రంధ్రం చేయడం వల్ల రోగి త్వరగా కోలుకుంటాడు
రోబోటిక్ సర్జరీలు చేయదగ్గ సమస్యలు
థైరాయిడ్ గడ్డలను తొలగించేందుకు
కడుపులో ఉండే గడ్డలు, కణితులు నిర్మూలించడానికి
కాలేయంలో ఉండే ట్యూమర్స్‌ను, కాలేయంపై ఏర్పడిన క్యాన్సర్లను తొలగించడానికి
పాంక్రియాస్ జబ్బులకు
పెద్ద పేగుకు వచ్చే ట్యూమర్లు, గడ్డలకు
గర్భాశయ శస్త్ర చికిత్సలకు
కిడ్నీ సర్జరీలకు



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

- **విజయవంతం చేయడానికి మేయర్ రివ్యూ సమావేశం**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

శుక్రవారం నుండి ప్రారంభం కానున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు. ఈ మేరకు నగర పాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా పరిసరాల పరిశుభ్రత ,పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ లక్ష్యంగా ఈ నెల 6 నుండి 15 వరకు నగర పాలక సంస్థ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. మొదటి రోజు శుక్రవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు





తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎం ఎల్ ఏ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ విచ్చేస్తున్నారని అన్నారు. కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా పరిశుభ్రతపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్లు, కాలువలు శుభ్రం చేయడం, వాహనాల మరమ్మత్తులు, నీటి సరఫరా సమస్యల పరిష్కారం,అన్ని వీధి దీపాలు వెలిగేలా చూడడం తదితర అనేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డివిజన్ లలో ఈ కార్యక్రమాలు విజయవంతం చేయడానికి కార్పొరేటర్లు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్ ఇ గురువీర, ఇ.ఇ. పివి. రామన్, డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి, ఆసిస్టెంట్ కమీషనర్ వెంకటేశ్వర్లు, , డి.ఇ. షాబాజ్, టిపిఎస్ నవీన్,ఆర్ ఓ ఆంజనేయులు , ఎ .ఇ తేజస్విని, మెప్మా టి ఎం సి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 6 నుంచి 15 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రతీ కార్యాలయంలో ఉన్న పెండింగ్ ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేయాలి
- 99 రోజుల కార్యాచరణ పై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 05 అక్షరం న్యూస్;

మార్చి 6 నుంచి 15 వరకు గ్రామాలు, అర్బన్ ప్రాంతాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 99 రోజుల కార్యాచరణ అమలు పై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి రాం రెడ్డి తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షమాట్లాడుతూ,లి మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని, ఇందులో భాగంగా ముందస్తుగా మార్చి 6 నుంచి 15 వరకుపారిశుధ్య నిర్వహణ , ఫైల్ క్లీయరెన్స్ అంశాల పై ప్రాధాన్యతతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాలు, పట్టణాలలో మాత్రమే కాకుండా ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని, పాత ఫర్నీచర్ తొలగించాలని, దీన్ని పై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఉన్న ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేయాలన్నారు. పంచాయతీ, మున్సిపల్ శాఖ అధికారులు 10 రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని , ఉదయం డిఎల్ పిఓ, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శుల, మున్సిపల్ కమిషనర్ ఫీల్డ్ లెవల్ లో తనీఖీలు నిర్వహిస్తూ ఎక్కడా రోడ్డు పై చెత్త లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వార్డు సభ్యులు, సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, మేయర్ వంటి ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. పబ్లిక్ ప్లేసెస్ పారిశుధ్యం పట్ల అత్యంత ప్రాధాన్యత కల్పించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పారిశుధ్య డ్రైవ్ అనంతరం కూడా స్థానిక సంస్థల అధికారులు రెగ్యులర్ గా పారిశుధ్యం పై ఫోకస్ పెట్టాలని, ప్రతివారం గ్రామం, అర్బన్ ప్రాంతాలలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పట్ల రిపోర్టు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి వారం ఒక శాఖకు సంబంధించిన కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. హెల్త్, సంక్షేమం, చైల్డ్ సేఫ్టీ, వ్యవసాయ, విద్యా, యువత స్పోర్ట్స్, మహిళా సంక్షేమం, పర్యావరణ వంటి అంశాలకు సంబంధించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు విజయవంతంగా చేసేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రత్యేక సమావేశాలకు నిర్ణయించిందన్నారు. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో, ఏప్రిల్ 16న మండల స్థాయిలో, మే 2న నియోజకవర్గ స్థాయిలో, మే 22న జిల్లా స్థాయిలో, జూన్ 2న రాష్ట్ర స్థాయి సమావేశం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వం అమలు చేసే వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలని అన్నారు.

ప్రతి శాఖ పరిధిలో చివరి దశలో ఉన్న పనులను పూర్తి చేసి 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ శాఖకు సంబంధించి సోలార్ ప్యానెల్ ఏర్పాటు గురించి రైతులు, గృహ వినియోగదారులకు సంబంధించి విస్తృతంగా అవగాహన కల్పించాలని ప్రత్యేక అధికారులు వారంలో ఒక రోజైనా క్షేత్రస్థాయిలో పాఠశాలలు పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని , జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, సంబంధిత అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి అయ్యప్ప స్వామి దేవాలయంలో అభిషేకం

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం

శ్రీ అయ్యప్పస్వామి జన్మనక్షత్రం అయిన ఉత్తరానక్షత్రం సందర్భంగా ఎన్ టి పి సి, పి టి ఎస్ వైకుంఠపురం లోని హరి హర దేవాలయం ప్రాంగణం లోగల శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం ఉదయం బ్రహ్మశ్రీ శ్రీ రాంపెల్లి వామనశర్మ పంచామృతాలతో స్వామి వారికి అభిషేకం చేసి నైవేద్యం, హారతి సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేసారు. దాతలు సి హెచ్ శ్రావణ్ కుమార్, బి శ్రీనివాస రావు, ఎం సంపత్ రావు గోత్ర నామాలతో అర్చన చేసారు. హరి హర దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలో బ్రహ్మశ్రీ రాంపెల్లి





వామనశర్మ గారు మాట్లాడుతూ..అయ్యప్ప భక్తులకు అత్యంత పుణ్యప్రదమైన మరియు ఆధ్యాత్మికంగా శక్తివంతమైన రోజు ఈ రోజు అని ఈపవిత్ర దినాన స్వామి వారిని ప్రసన్నం చేసుకొని మరియు ఆత్మశుద్ధి చేసుకోవాలి అన్నారు.ప్రతి అయ్యప్ప భక్తుడు ఇంట్లో లేదా దేవాలయంలో అయ్యప్ప అష్టోత్తరం లేదా సహస్రనామ పఠనం చేసి "ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప" అనే దివ్య మంత్రాన్ని 108 సార్లు జపించడం ఉత్తమం అని తెలిపారు. తులసి దళాలు, పుష్పాలతో అర్చన చేసి, దీపారాధన చేయాలి అని అప్పం, అరవణ పాయసం వంటి తీపి ప్రసాదాలను సమర్పించాలి అని సాధ్యమైతే పేదలకు లేదా చిన్న పిల్లలకు శక్తి మేరకు అన్నదానం చేయాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు తిరుపతి, దేవాలయం కమిటీ సభ్యులు పి సంపత్ రావు, గురుస్వాములు శ్రీధర్, దీక్షిత్ శ్రీనివాస్ స్వామి మరియు భక్తులు పాల్గొన్నారు. ఏంఏ

## బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్ల పై క్రిమినల్ కేసులు నమోదు

- ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పెండింగ్ సిఎంఆర్ రైస్ బకాయిల పై సంబంధిత రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి- 05 అక్షరం న్యూస్;

బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి హెచ్చరించారు.

గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెండింగ్ సిఎంఆర్ రైస్ బకాయిల పై డిసిపి రాం రెడ్డి, అదనపు కలెక్టర్ డి.వేణ తో కలిసి సంబంధిత రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూలి అనేక సార్లు గడువు ఇచ్చినప్పటికీ సిఎంఆర్ లక్ష్యం మేరకు బియ్యం ఇవ్వని రైస్ మిల్లర్లకు విధించిన జరిమానా రుసుము శనివారం నాటికి చెల్లించాలని లేనిపక్షంలో క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఖరీఫ్ ,రబీ సీజన్ సంబంధించి రికార్డుల మీద ఉన్న ధాన్యం మిల్లులు లో కనిపించడం లేదని, దీనికి సంబంధించి మిల్లర్ల నుంచి ధాన్యానికి సంబంధించిన బకాయిలు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. లిబకాయిలు చెల్లించని మిల్లర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు బ్లాక్ లిస్టులో పెడతామని కలెక్టర్ హెచ్చరించారుడిఫాల్టర్లుగా గుర్తించడం విలువలకు సంబంధించి ఓనర్లు, డైరెక్టర్, లీజు దారులు, కుటుంబ సభ్యుల ఆస్తులపై లావాదేవీలు జరగకుండా కట్టడి చేస్తామని అన్నారు. డిసిపి రాంరెడ్డి మాట్లాడుతూ,లి రైస్ మిల్లర్లు డిఫాల్టర్లుగా మారితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని, అనవసరంగా జైలు కు వెళ్ళాల్సి వస్తుందని, అటువంటి పరిస్థితి తెచ్చుకోకుండా బకాయిలు సకాలంలో చెల్లించాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఎసిపి రమేష్ పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో మందుల కొరత రాకుండా పటిష్ట చర్యలు

- ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి- 05 అక్షరం న్యూస్;

ఆసుపత్రిలో మందుల కొరత రాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సుల్తానాబాద్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి ఆసుపత్రి ఓపి సేవలను పరిశీలించి డెంటల్ ఓపి కు వస్తున్న కేసులు , అందిస్తున్న చికిత్స గురించి వివరాలు తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్ హెల్త్ చెక్ అప్ షెడ్యూల్ ప్రకారం జరిగేలా చూడాలని, అవసరమైన వ్యాక్సినేషన్ 100% పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. రోగులతో ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రి కి వచ్చిన పేషంట్ లతో మాట్లాడారు.ఎన్.సి.డి విభాగం పరిశీలించి ఎట్టి పరిస్థితుల్లో మందుల కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి ఆర్.ఎం.ఓ, సిబ్బంది, పాల్గొన్నారు.

## త్వరలో వీ-హబ్ ప్రారంభం

- ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రంగంపల్లి లోని వీ-హబ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి- 05 అక్షరం న్యూస్ ;

రంగంపల్లి లో నూతనంగా నిర్మించిన వీ-హబ్ కేంద్రం ను త్వరలో ప్రారంభించనున్నట్లు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పెద్దపల్లి మండలం రంగంపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న వీ-హబ్ కేంద్రం ను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూలి వీ-హబ్ కేంద్రం నూతన భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయని, వీ-హబ్ నిర్వహణకు అవసరమైన ఫర్నీచర్ కూడా వచ్చిందని అన్నారు. వీ-హబ్ కేంద్రం ద్వారా జిల్లాలోని వివిధ మహిళలకు వ్యాపార రంగంలో అవసరమైన నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. వీ-హబ్ కేంద్రం ను త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.డి.ఓ. కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఉపాధి పై దాడికి వ్యతిరేకంగా,ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే బీజేపీ మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

**ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే జ్యోతీ పిలుపు**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

శ్రామిక మహిళల ఉపాధి పై మోడీ ప్రభుత్వం జరుపుతున్న దాడికి వ్యతిరేకంగా మార్చి 1నుండి 8 వరకు జరుగు అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం విజయవంతం చేయాలని ఎన్ టి పి సి లో రెండు సెంటర్లలో గురువారం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా లిప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే జ్యోతీలి పాల్గొని మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం శ్రామిక వర్గ మహిళల పై పనిభారాన్ని మోపుతూ, వారి శ్రమను దోచుకునేందుకు అదనపు పని గంటలు పెంచుతూ, కార్పొరేట్లకు ఊడిగం చేసే విధానాలను అమలు చేస్తున్నారని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చి, బడ్జెట్లో కోతలు విధిస్తూ క్రమంగా ఆ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఇది 26 లక్షల కోట్ల ఉపాధి జాబ్ హోల్డర్లకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు, ఉపాధి కల్పించేందుకు ఈ పథకాన్ని అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఉపాధి హామీ పథకంలో అత్యధికంగా పని దొరికేది మహిళలకు, దళిత, ఆదివాసి, గిరిజనులకు మాత్రమేనని ఆ చట్టాన్ని రద్దు చేస్తే ఆ సామాజిక వర్గ ప్రజలు తీవ్రంగా నష్టపోతారని విమర్శించారు. పేరు మార్చిన ఈ పథకానికి 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రాలు ఖర్చులు భరించాలని వారు డిమాండ్ చేశారు, అంతేకాకుండా దేశవ్యాప్తంగా మహిళలకు జరుగుతున్న హింసలకు వ్యతిరేకంగా పోరాడాలని, "మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం" సందర్భంగా జరిగే సభలు సమావేశాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు చిలుక శంకర్,పిఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు కే సమ్మక్క, సరోజన ,సరూప, సూర్యావతి వెంకటమ్మ పుష్ప , ఓదమ్మ. సంధ్య. సరస్వతి. రాజామణి. రాజేశ్వరి శంకరమ్మ. సుశీల. పోచమ్మ తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.





# గోదావరి పుష్కర ఘాటు నిర్మాణం..

- **భక్తుల భద్రతపై గోదావరి నది వద్ద పరిశీలించిన మేయర్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

వచ్చే సంవత్సరం జూన్ లో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు దృష్టిలో ఉంచుకొని ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఘాట్ ల నిర్మాణం , భక్తుల సౌకర్యార్థం ఇతరత్రా సౌకర్యాలు కల్పించేందుకు సమగ్ర డి పి ఆర్ తయారు చేయనున్నట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి వెల్లడించారు.మునిసిపల్ , నీటి పారుదల శాఖ ఇంజనీర్లు , కార్పొరేటర్లు , కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులతో కలసి ఆయన గోదావరి ఖని పుష్కర ఘాట్, మల్కాపూర్ శివారు , సింగరేణి ఇన్ టేక్ వెల్ , గోలివాడ , జనగామ తదితర చోట్ల గోదావరి నదీ తీరాన్ని సందర్శించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నెండు సంవత్సరాలకు ఒక సారి వచ్చే పుష్కరాల సంధర్భంగా పుష్కర స్నానానికి రామగుండం కు రాష్ట్రీ నలుమూలల నుండి లక్షలాదిగా విచ్చేసే సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసేందుకు ఏడాది కన్నా ముందే ప్రతిపాదనలు తయారుచేసి ఎం ఎల్ ఎ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి సమర్పించి నిధులు మంజూరు చేయించి పుష్కరాల ప్రారంభానికి ఆరు నెలల ముందే అవసరమైన సౌకర్యాలన్నీ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , పలువురు కార్పొరేటర్లు , నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , డి ఇ ఇ లు షాభాజ్ , జమీల్ , చంద్రమౌళి , టి పి ఎస్ నవీన్ , నీటి పారుదల శాఖ డి ఇ శరత్ బాబు , నాయకులు సింగరేణి శ్రీనివాస్ , ఎస్ కె కన్సల్టెన్సీ ప్రతినిధి రంగారెడ్డి తదితరులు ఉన్నారు. కాగా అంతకు ముందు ఆయన పుష్కర ఘాట్ ల నిర్మాణం పై ఎస్ కె కన్సల్టెన్సీ రూపొందించిన మ్యాప్ ను నగర పాలక సంస్థ కార్యాలయంలో పరిశీలించారు, సకాలంలో పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఎం ఎల్ ఎ ఆదేశించారని అన్నారు . ఈ మేరకు డి పి ఆర్ తయారు చేయడానికి ఆయా ఇంజనీర్లతో కలిసి గోదావరి నదీ తీర ప్రాంతాలను సందర్శించడం జరుగుతున్నదని అన్నారు.







## వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్ )మార్చి 05:

కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,మాజీ ఉప ముఖ్యమంత్రిస్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన సందర్బంగా వేం నరేందర్ రెడ్డి కి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, మాజీ పిఏసీఎస్ చైర్మన్ కరుణాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఇన్స్పైర్ అవార్డుకు ఆశ్వరావుపల్లి విద్యార్థిని ఎంపిక



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ ) మార్చి, 5:

మండలంలోని ఆశ్వరావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని బోడ లాస్య జాతీయ స్థాయి ఇన్స్పైర్ అవార్డు 2025-26 కు ఎంపికయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.శోభన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శోభన్ బాబు మాట్లాడుతూ లాస్య జాతీయ స్థాయి ఇన్స్పైర్ అవార్డుకు ఎంపిక కావడం అభినందనీయమని, ఆమె సహచర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. లాస్య జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక కావడం పట్ల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ టి.రేణుక, సర్పంచ్ పి.చైతన్య హర్షం వ్యక్తం చేశారు.

## ఆడ బిడ్డ పెండ్లి కి 5016 అందించి వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్




ఓదెల/ పెద్దపల్లి మార్చి 05(అక్షరం న్యూస్ )

ఓదెల మండలం లోని హరిపురం గ్రామంలో సర్పంచ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా,హరిపురం గ్రామంలో గుండేటి లత రాజవీరు ల ఏకైక పుత్రిక నవ్య వివాహం సందర్భంగా... గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ హరిపురం ఆడబిడ్డ నవ్య పెండ్లి కానుకగా ?5,016/- అందజేసి నూతన దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు ఆశీర్వాదాలు అందించారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్, వార్డ్ సభ్యులు అసరి మహేందర్ యాదవ్, బేరం రాజయ్య, బొమ్మ ఐలయ్య,తుమ్మల చంద్రయ్య,లక్ష్మయ్య,కాసారపు మహేష్,గంధం రవి, గుండేటి కుమార్, ఇద రాకేష్,వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు


## చైర్మన్ మల్లయ్య, కౌన్సిలర్లను సన్మానించిన ఐటిఐ వాకర్స్ అసోసియేషన్



పెద్దపల్లి టౌన్ మార్చి 05 అక్షరం న్యూస్

పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లను పెద్దపల్లి ఐటిఐ వాకర్స్ అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. గురువారం ఉదయం వాకర్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు ఐటిఐ మైదానంకు వచ్చిన మున్సిపల్ చైర్మన్ మల్లయ్య తో పాటు కౌన్సిలర్ల బృందానికి వాకర్స్ అసోసియేషన్ బృందం పూల బొకే అందించి పూలమాలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ కు వెన్నంటి ఉండి పెద్దపల్లి ఎమ్మెల్యే సహకారంతో ఐటిఐ మైదానంలో నిర్మాణం అవుతున్న స్విమ్మింగ్ పూల్, వాకింగ్ ట్రాక్ నిర్మాణం కోసం తన వంతు సహకారం ఉంటుందని అలాగే మున్సిపల్ కౌన్సిల్లో మాట్లాడి జిమ్ము పరికరాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ ఉప్పు స్వరూప రాజు తో పాటు మూడో వార్డు కౌన్సిలర్ మొలుగూరి కమల్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ కొమ్ము సుధాకర్, ఐదవ వార్డ్ కౌన్సిలర్ గుజ్జుల కుమార్ తో పాటు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కొట్టే లక్ష్మయ్య, చింతపండు రాజమల్లుతో పాటు అధిక సంఖ్యలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

## ఆర్ ఎఫ్ సి ఎల్ కొత్త సీఈఓ గా సంజీవ్ గులాటి బాధ్యతల స్వీకరణ



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఎరువుల , రసాయనాల లిమిటెడ్ సంస్థకు ఆర్ ఎఫ్ సి ఎల్ నూతన ముఖ్య కార్య నిర్వాహణాధికారిగా సంజీవ్ గులాటి బాధ్యతలు స్వీకరించారు. నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (ఎన్ఎఫ్ఎల్) లో 35 సంవత్సరాల విశిష్ట సేవా అనుభవం కలిగిన గులాటి యాంత్రిక ఇంజినీరింగ్‌లో నైపుణ్యం సాధించారు. ఎరువుల కర్మాగారాల నిర్వహణ, సంరక్షణ మరియు ప్రాజెక్టుల అమలు రంగాల్లో విశాల అనుభవం కలిగి ఉన్నారు.ఆయన నాయకత్వంలో సంస్థ కార్యకలాపాల్లో మరింత సమర్థత, నాణ్యతా ప్రమాణాలు మరియు నవీన ఆవిష్కరణలకు ప్రాధాన్యం పెరిగి, ఆర్ఎఫ్‌సీఎల్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది.

# శ్రీ జగత్ మహా మునీశ్వర ఆశ్రమంలో మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ ప్రత్యేక పూజలు



కాల్వ శ్రీరాంపూర్ / మార్చి 5 / అక్షరం న్యూస్:
హన్మకొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ గురువారం మండల కేంద్రంలోని పాండవుల గుట్ట ఆవరణలో ఉన్న శ్రీ జగత్ మహా మునీశ్వర స్వామి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆశ్రమ పిఠాధిపతులు శ్రీ బసవత్తుల రాజమౌళి శ్వర స్వాముల పర్యవేక్షణలో వినయ్ భాస్కర్ కి పూర్ణ కుంభముతో స్వాగతం పలికి శ్రీ జగత్ మహా మునిశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వేద పండితులు ముల్కల్ల గోవర్ధనశాస్త్రి,రంగారెడ్డి, రాంరెడ్డి, విరాట్ మౌళి, మరియు వేద పాఠశాల విద్యార్థుల పాల్గొన్నారు.

# నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపీడీవో



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -05(అక్షరం న్యూస్ )
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసుకోవాలని ముస్తాబాద్ ఎంపీడీవో లచ్చాలు అన్నారు ముస్తాబాద్ మండలంలోని బదనకల్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల ను పరిశీలించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు అప్ లోడ్ చేయాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకపోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని, మేస్త్రీలు కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించవద్దని సూచించారు. వీరితో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ వార్డ్ సభ్యులు తుపాకుల శ్రీను పద్మ గౌడ్ కార్యదర్శి నవ్య వార్డ్ సభ్యులు శరత్ పాల్గొన్నారు

# నిడిగొండలో చాళుక్యుల కాలం నాటి వీరగల్లులు




జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 05:
రఘునాథపల్లి మండలంలో ని నిడిగొండకురుమగూడెం పొలాల్లో చాళుక్యుల కాలం నాటి వీరగల్లులను కొత్త తెలంగాణ చరిత్ర బృందం గుర్తించింది. బృంద సభ్యుడు కెవిజికె ఆచార్య బృందం వీటిని కనుగొనగా, కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ శిల్పాల వివరాలను వెల్లడించారు. హైవే పక్కన ఉన్న వెంచర్ లో విరిగిన వీరగల్లుపై అంతస్తు వీరస్వర్గం శిల్పాలు లభించాయి. ప్రాచీన చరిత్రను చాటిచెప్పే ఈ చారిత్రక ఆధారాలను కాపాడుకోవాలని చరిత్రకారులు కోరారు.

# ఎన్ టి పి స రామగుండం తెలంగాణ ప్రాజెక్టులో 55వ జాతీయ భద్రత దినోత్సవం

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
55వ జాతీయ భద్రతా దినోత్సవాన్ని గురువారం ఎన్ టి పి సి రామగుండం, తెలంగాణ ప్రాజెక్టులో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఉద్యోగులు, సహచర సిబ్బంది, సీఐఎస్ఎఫ్ సిబ్బంది మరియు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ అధిపతి చందన్ కుమార్ సామంత (కార్యనిర్వాహక డైరెక్టర్ -- రామగుండం ఒ తెలంగాణ) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రామగుండం, తెలంగాణ కేంద్రాల జనరల్ మేనేజర్లు, సీఐఎస్ఎఫ్ అధికారులు, విభాగాధిపతులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.ప్రారంభంలో భద్రతా విభాగం అదనపు ప్రధాన నిర్వాహకుడు (సేఫ్టీ) స్వాగత ప్రసంగం చేసి, రెండు కేంద్రాల భద్రతా ప్రదర్శనపై సమగ్ర వివరాలు తెలియజేశారు. ఎన్టీపీసీ కార్యకలాపాలలో భద్రతకు ఉన్న ప్రాముఖ్యతను వివరించి, భద్రతా పద్ధతులు మరియు ప్రవర్తనలో నిరంతర మెరుగుదల అవసరాన్ని ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధిపతి చందన్ కుమార్ సామంత భద్రతా పతాకాన్ని ఆవిష్కరించి సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సంవత్సరపు భద్రతా దినోత్సవ థీమ్ "ప్రజలను భాగస్వామ్యం చేయండి, విద్యాబోధన చేయండి, శక్తివంతం చేయండి -- భద్రతను పెంపొందించండి" అనే సందేశాన్ని ప్రస్తావిస్తూ, భద్రతా సంస్కృతిని బలోపేతం చేయడానికి ప్రతి ఉద్యోగి చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరాన్ని వివరించారు. పనిస్థలంలో అసురక్షిత పనులను నిలిపివేయగల ధైర్యం ప్రతి ఉద్యోగికి ఉండాలని సూచించారు. 'సున్నా ప్రమాదాలు' లక్ష్యంగా ప్రతి విభాగాధిపతి భద్రతా సందేశాన్ని ప్రతి కార్మికుడికి చేరేలా చూడాలని పిలుపునిచ్చారు. భద్రతా సంస్కృతిని కాపాడడంలో అన్ని విభాగాలు చూపుతున్న కృషిని అభినందించారు.భద్రతా ప్రతిజ్ఞను తెలంగాణ ఆపరేషన్ ఒ నిర్వహణ విభాగ జనరల్ మేనేజర్ ముకుల్ రాయ్ ఆంగ్లంలో, రామగుండం ఆపరేషన్ ఒ నిర్వహణ విభాగ జనరల్ మేనేజర్ మనీష్ అగర్వాల్ హిందీలో, తెలంగాణ ఆపరేషన్ విభాగ అదనపు ప్రధాన నిర్వాహకుడు కె. లింగయ్య తెలుగులో చదివించారు.










# న్యాయవాదును అవమాన పరిచిన సి.ఐని వెంటనే సస్పెండ్ చేయాలి

- న్యాయవాదులకు రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఎంటీ
- 20 రోజులుగా లాయర్లకు నిరసన చేస్తుంటే ఎమ్మెల్యే కు పట్టాదా
- ఎమ్మెల్యే బాధ్యత తీసుకోవాలి...సిఐ తో క్షమాపణ చెప్పించి వెంటనే సస్పెండ్ చేయాలి
- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం లో పోలీసు రాజ్యం నడుస్తోంది... న్యాయరక్షన కోసం పనిచేసే న్యాయవాదులకే రక్షణ లేకుంటే ఇక సామాన్యుల పరిస్థితి ఎంటీ... న్యాయవాదును అవమాన పరిచి బెదిరించిన గోదావరిఖని వన్ టౌన్ సి.ఐని వెంటనే సస్పెండ్ చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ గారు డిమాండ్ చేశారు. న్యాయవాదులను అవమాన పరిచిన గోదావరిఖని వన్ టౌన్ సీఐ ని సస్పెన్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక న్యాయవాదులు రిలే నిరహరదీక్షలు చేపట్టారు. ఈ దీక్ష లకు రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ గారు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... న్యాయాన్ని కపాడే న్యాయవాదులకే రక్షణ లేదన్నారు. న్యాయవాదులను అవమాన పర్చడం బెదిరించడం ఇలాంటి సందర్భం పునరావృతం కాకుండా ఉండాలనీ, ఈ సంఘటనలపై పోలీసు యాత్రాగం పాలకులు స్పందించక పోవడం దుర్మార్గం అన్నారు. గత 20 రోజులుగా న్యాయవాదులు తమకు అవమానం జరిగిందని వెంటనే జ.× సస్పెన్షన్ చేయాలనీ నిరసన చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ఎమి పట్టనట్లు వ్యవరించడం ఎంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే భాద్యత తీసుకుని న్యాయవాదులకు క్షమాపణ చేప్పించాలని డిమాండ్ చేశారు. న్యాయం చేసే న్యాయవాదులను అవమాకరంగా మాట్లాడినా సర్కిల్ ఇన్స్పెక్టర్ పట్ల రామగుండం పోలీసు కమీషనర్ ఎమ్మెల్యే స్పందించాలి గోదావరిఖని వన్ టౌన్ సి ఐ నిసస్పండ్ చేయాలన్నారు.గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్ కుమార్కమిటీ సభ్యులు ముచ్చకుర్తి కుమార్, డి.గోపాల్ రెడ్డిపంగా శంకర్రాగం శ్రీధర్సభ తబస్సుం ,శోభ ,పులిపాక రాజకుమార్ ,గాదె శ్రీలతసీనియర్ ,జూనియర్ న్యాయవాదులు గొర్రె రమేష్ ,బల్మూరి అమరేందర్ రావు ,మేడ చక్రపాణి,గుల్ల రమేష్పెట్టెం శ్రీనివాస్ ,సీతాకారి చంద్ర శేఖర్ ,నూతి సురేష్ ,రామ టెంకి శ్రీనివాస్,అసంపల్లి రవీంద్ర ,జపతి రాజేశం ,గంగాధర్ ,శ్రీకాంత్,ఎంచర్ల మహేష్ ,రేష్మ ,ప్రసన్న ,పుట్ట అంజలి,షమీమ్ సుల్తానా ,రజిత ,అంజలి,ప్రసన్న ,సుజాత ,సౌందర్య బీ.ఆర్ ఎస్ నాయకులునారాయణదాస్ మారుతిబుర్ర వెంకటేష్ బాను చందర్కోడి రామకృష్ణకిరణ్ జీకనకరాజువీరలాల్ పొన్నం విజయ్ గౌడ్రామచందర్వో ల్లల మల్లేశంవో ల్లల కమలాకర్ పాల్గొన్నారు.న్యాయవాదులు మార్కాపురి తిలక్గూడెపు వెంకటేష్ఎస్.రామకృష్ణఅఖిల్ కుమార్నిఖిల్ కుమార్ రిలే నిరహర దీక్షలు చేపట్టారు.



# కూనచ్చుల మహేందర్‌కు ఈటల రాజేందర్ భరోసా: "నీకు నేనున్నా.. అధైర్యపడకు



కరీంనగర్, చిగురుమామిడి మార్చి 05 (అక్షరం న్యూస్)
తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి టిఎంపిఎస్ జిల్లా అధ్యక్షుడు కూనచ్చుల మహేందర్ కు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పరామర్శించారు. వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉండగా ప్రమాదవశాత్తు మహేందర్ కాలు ఫ్రాక్చర్ కావడంతో, ప్రస్తుతం ఆయన కరీంనగర్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఈటల రాజేందర్, మహేందర్ నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మహేందర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ఎంపీ, ఈ కష్టసమయంలో తాను అండగా ఉంటానని, తన సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి టిఎంపిఎస్ కరీంనగర్ జిల్లా నాయకులు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల రవీందర్, ముదిరాజ్ సీనియర్ నాయకులు చొప్పరి వేణు, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చొప్పదండి పురం రాజేశం, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామడుగు మామిడి తిరుపతి, సీనియర్ ముదిరాజ్ నాయకులు జడగల రాజయ్య ముదిరాజ్, నిమ్మల కిషన్, జిల్లా కార్యదర్శి బాలంకి మల్లేష్, జిల్లా అధికార ప్రతినిధి పిల్లి రవి,మరియు నాయకులు పాల్గొన్నారు.



# అధికార గర్వం - మానవతకు గాయం

- **ఇరాన్ సంక్షోభం వెనుక దశాబ్దాల చరిత్ర.**

అక్షరం న్యూస్ ప్రతినిధి , సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) ,మార్చి 5,.

(మహమ్మద్ యూసుఫ్ అలీ)


పశ్చిమ ఆసియా మరోసారి రక్తాశ్రువులతో తడిసిపోతోంది. దశాబ్దాలుగా రగులుతున్న ఇరాన్-ఇజ్రాయెల్ వైరం, అమెరికా జోక్యంతో ఇప్పుడు పతాక స్థాయికి చేరింది. ఇరాన్ అత్యున్నత ఆధ్యాత్మిక నేత ఆయతుల్లా అలీ ఖమేనీని లక్ష్యంగా చేసుకుని జరిపిన దాడి, కేవలం ఒక వ్యక్తిని అంతం చేయడం కాదు, ఒక దేశ సార్వభౌమత్వాన్ని



తుత్తునియలు చేయడమే. కొంత గతం లోకి వెళితే 1979 ఇరాన్ ఇస్లామిక్ విప్లవం నుండి మొదలైన సుదీర్ఘ రాజకీయ పోరాటం. ఒకప్పుడు ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య సన్నిహిత సంబంధాలు ఉండేవన్నది చారిత్రక సత్యం. 1979కి ముందు ఇరాన్‌ను పాలించిన 'షా' కాలంలో ఇరు దేశాల మధ్య వాణిజ్య, సైనిక సంబంధాలు బలంగా ఉండేవి. అయితే, 1979లో జరిగిన ఇస్లామిక్ విప్లవం తర్వాత ఆయతుల్లా ఖొమేనీ నేతృత్వంలో ఇరాన్ తన విదేశీ విధానాన్ని పూర్తిగా మార్చుకుంది. అమెరికాను "పెద్ద సైతాన్"గా, ఇజ్రాయెల్‌ను "చిన్న సైతాన్"గా ప్రకటించి, పాలస్తీనా విముక్తి కోసం గొంతు ఎత్తింది. అప్పటి నుండి మొదలైన ఈ ప్రాక్సీ యుద్ధం సిరియా, లెబనాన్, యెమెన్ వంటి దేశాలకు విస్తరించి, నేడు ఖమేనీ హత్యతో ప్రత్యక్ష యుద్ధంగా మారిపోయింది. ఇదిలా ఉండగా మన దేశం లో ఈ పరిణామాలపై వస్తున్న స్పందనలను గమనిస్తే, మన సమాజంలో విభిన్న భావజాలాల మధ్య ఘర్షణ స్పష్టంగా కనిపిస్తోంది. కాశ్మీర్ లోయ నుండి దేశ రాజధాని వరకు వెల్లువెత్తుతున్న నిరసనలు కేవలం రాజకీయ ప్రదర్శనలు కావు. అవి బలహీన దేశాలపై బలమైన దేశాలు చేస్తున్న ఆధిపత్యానికి వ్యతిరేకంగా సామాన్యుడు వినిపిస్తున్న ఆక్రందన. దురదృష్టవశాత్తు, ఈ నిరసనలను కొందరు మతపరమైన అద్దాలతో చూడటం విచారకరం. ఖమేనీ మరణాన్ని ఖండించే వారిని "ఇరాన్ ఏజెంట్లు"గా ముద్ర వేయడం, వారికి "ఇరాన్ వెళ్ళిపోండి" అని సలహాలు ఇవ్వడం మానవ విలువలకు వాటి స్ఫూర్తికే విరుద్ధం. ఏ మతం, ఏ ప్రాంతం, ప్రజలైన వారి పై జరుగుతున్నామారణ హోమాన్ని ఖండించాల్సిందే.



మానవత్వానికి మతం లేదు, అన్యాయం ఎక్కడ జరిగినా దాన్ని నిరసించడం ఒక నాగరిక పౌరుడి కనీస బాధ్యత. అంతర్జాతీయ వేదికల పై అమెరికా యుద్ధ ప్రణాళికలను ఆ దేశ ప్రజలే స్వయంగా వ్యతిరేకిస్తున్నారు. వాషింగ్టన్ వీధుల్లో అమెరికన్లు నిరసనలు చేస్తూ, తమ పన్నుల డబ్బును విదేశీ యుద్ధాలకు కాకుండా ప్రజా శ్రేయస్సుకు ఖర్చు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గతం లో కూడ యుద్ధం ఆపేయాలని ఇజ్రాయెల్ ప్రజలు రోడ్ల పై కి వచ్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేశారు. జర్మనీ లో కూడ యుద్ధానికి వ్యతిరేకంగా ప్రజలు గళం విప్పారు. స్పెయిన్ వంటి దేశాలు అమెరికా యుద్ధ నౌకలకు తమ ఓడరేవుల్లో అనుమతి నిరాకరించడం ద్వారా, యుద్ధం కంటే శాంతే ముఖ్యమని ప్రపంచానికి చాటి చెప్పాయి. ప్రపంచవ్యాప్తంగా మేధావులు ఈ హత్యను "రాజకీయ ప్రయోజనాల కోసం చేసిన నేరం"గా అభివర్ణిస్తున్నారు. అగ్ర దేశాలు తమ స్వప్రయోజనాల కోసం అంతర్జాతీయ వ్యవస్థలో 'టార్గెటెడ్ కిలింగ్స్'చేస్తూ ప్రపంచం లో అశాంతి కు కారణమవుతున్నారు. గతం లో ఇరాక్,అఫ్గానిస్తాన్,లిబియా దేశాలు ఇలాంటి అరచకత్వానికి బలయ్యాయి, ఒకప్పుడు అట్టహాసంగా వెలిసిల్లిన ఆ దేశ ప్రజలు ఇప్పుడు పూట తిండి కోసం అలమటిస్తున్నారు.ఈ మద్య కాలం లో వినిజియోల దేశద్యక్షుడిని ఏకంగా తమ ఆధీనం లోకి తీసుకుని ఆ దేశ సార్వభౌమత్వాన్ని కాల రాయడం మన ముందుంధి. దశాబ్దాల నుంచి తమకు ఎదురు తిరిగిన నేతలను అడ్డు తొలగించుకోవడం అగ్రరాజ్య దౌత్య నీతి లో ఓ భాగం. నేడు ఖమేనీ హత్య కూడ అమెరికా దౌత్య విధానం లో ఓ భాగమే. . అమెరికా ఎప్పుడు భారత్ పక్షాన నిలబడలేధు. తమ అవసరాలకు అనుగుణంగా రంగులు మారడం బాగా తెల్సు.



అమెరికా ఒక అవకాశ వాధ దేశం. వారి దౌత్య నీతి లో కేవలం వారి స్వ ప్రయోజనాలే ముఖ్యం. అందుకోసం వారు ఏమైనా చేయగలరు,1971లో భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీకి, అమెరికా మాజీ అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ కు మద్య జరిగిన వివాదం ప్రపంచం బిత్తెరపోయేలా చేసింది. బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం సమయం లో అమెరికా పాకిస్థాన్‌కు మద్దతు ఇచ్చేది. బంగ్లాదేశ్ విముక్తి పై భారత్ జోక్యం చేసుకోవడాన్ని నిక్సన్ వ్యతిరేకించారు. కానీ ఇందిరా గాంధీ ఎవరికీ భయపడకుండా బంగ్లాదేశ్‌కు అండగా నిలిచారు. అమెరికా బెదిరింపులను లెక్కచేయకుండా భారత్ విజయం సాధించడం ద్వారా ప్రపంచం ఇందిరా గాంధీని "ఐరన్ లేడీ" గా గుర్తించింది.దీంతో భారత్ శక్తి, మన దేశ దౌత్య నీతి అగ్ర రాజ్యానికి తెలిసి వచ్చింది ఈ మద్య కాలం లో ట్రంప్ భారత్ కు వ్యతిరేకంగా తీసుకున్న పన్నుల నిర్ణయాలే అందుకు నిదర్శనం. అసలు అర్థం చేసుకోవాల్సింది ఏంటంటే హిందూ-ముస్లిం అజెండా పక్కకు పెట్టి యుద్ధం వల్ల పెరిగే చమురు ధరలు, ప్రపంచవ్యాప్తంగా ఏర్పడే ఆర్థిక మాంద్యం ఏ ఒక్క మతానికో పరిమితం కావు. అవి ప్రతి సామాన్యుడి జీవితాన్ని అతలాకుతలం చేస్తాయి. బుద్ధుడు, గాంధీ నడిచిన నేల నుండి యుద్ధానికి వ్యతిరేకంగా గొంతు రావడం సహజం. అధికార దాహం తీర్చుకోవడానికి అగ్రరాజ్యాలు ఆడుతున్న ఈ చదరంగంలో బలి అవుతున్నది సామాన్య మానవుడే. ఏ దేశమైనా సరే, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలే తప్ప క్షిపణులతో కాదు. మానవత్వం వర్ధిల్లాలంటే ద్వేషాన్ని వీడి, శాంతి మార్గంలో పయనించడమే ఏకైక మార్గం.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- **సీఎస్‌కు ఎమ్మెల్సీలు ఏవీఎన్ రెడ్డి, మల్క కొమరయ్య వినతి**



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 5 అక్షరం న్యూస్;

రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, ఏవీఎన్ రెడ్డి కోరారు. గురువారం ప్రూఖూ యూనియన్ నేతలతో కలిసి వారు సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని (సీఎస్) కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయుల సమస్యలను గుర్తించి వాటికి త్వరితగతిన పరిష్కార మార్గాలు చూపాలని ప్రభుత్వాన్ని కోరారు.వినతిపత్రంలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా ఙూజ--2003 ద్వారా అర్హత పొందిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం (ూూూ) ను వెంటనే అమలు చేయాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న సుమారు 3,000 మంది బోధనా సిబ్బందిని విద్యాశాఖలో విలీనం చేసి, వారి వేతనాలను 010 పద్దు ద్వారా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మోడల్ స్కూల్స్, కేజీబీవీలు మరియు ఇతర రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న బోధనా, బోధనేతర సిబ్బందికి క్యాష్‌లెస్ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు చేయాలని తెలిపారు. ఈ పథకానికి ప్రతిపాదించిన 1.5 శాతం కాంట్రిబ్యూషన్‌ను కొత్తూా=జ అమలు అనంతరం మాత్రమే అమలు చేయాలని సూచించారు.అదేవిధంగా జి.ఓ. 317 సవరణ జీవోను అమలు చేసి, సుమారు 3,200 మంది ఉపాధ్యాయులు మరియు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీవిత భాగస్వాములకు శాశ్వత ఉపశమనం కల్పించాలని కోరారు. జి.ఓ. 190, జి.ఓ. 25 అమలులో ఉన్న సమస్యలను పరిష్కరించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

ఇక స్టేక్‌హోల్డర్ల అభిప్రాయాలు తీసుకోకుండా సమర్పించిన తెలంగాణ విద్యా కమిషన్ నివేదికను తక్షణమే నిలిపివేసి, అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా సీఎస్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, ఏవీఎన్ రెడ్డితో పాటు ప్రూఖూ రాష్ట్ర అధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య పాల్గొన్నారు.

## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -05(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి సర్పంచ్ చిగురు నరేష్ అధికారులతో, పంచాయతీ పాలకవర్గంతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిగురు నరేష్ మాట్లాడుతూ. ప్రభుత్వ పథకాల ద్వారా ఇలాంటి అభివృద్ధి పనులు జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలగందుల సుమన్, ఎంపీడీవో లచ్చాలు, అరవింద వార్డ్ మెంబర్ శరత్ పద్మ తుపాకుల శ్రీనివాస్ గౌడ్ లు పాల్గొన్నారు

## పేదలకు గూడు కాంగ్రెస్ తోనే సాధ్యం

- **కాంగ్రెస్ మండల అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -05(అక్షరం న్యూస్ )

నిరుపేదలకు కూడు, గూడు కల్పించడం కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం అని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి అన్నారు. గురువారం ముస్తాబాద్ మండలం రాంరెడ్డి పల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు నిర్మించుకున్న మమత-శ్రీనివాస్ గృహ ప్రవేశ కార్యక్రమం కు ముఖ్య అతిధి గా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

ప్రభుత్వం గ్రామాల్లో మరిన్ని ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేసేందుకు ప్రణాళిక లను సిద్ధం చేసిందన్నారుగత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని చెప్పి పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు నిజమైన న్యాయం జరుగుతోందని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది పేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన కనమేని చక్రధర్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -05(అక్షరం న్యూస్ )

తెలంగాణ రాష్ట్ర సలహాదారు వేం నరేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యులుగా కాంగ్రెస్ ఖరారు చేయడం తో కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కనమెని చక్రధర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి శాలువా తో సత్కరించారు. శుభాకాంక్షలు తెలియచేశారు.పార్టీ కోసం సుదీర్ఘకాలంగా సేవలను అందిస్తోండటం, జాతీయ స్థాయిలో తెలంగాణ అవసరాలు, పార్టీ గళాన్ని రాజ్యసభలో గట్టిగా వినిపించడానికి సమర్థులైన నాయకులను ఎన్నుకునే క్రమంలో వీరి ప్రాధాన్యత ఇచ్చారని వారు తెలిపారు

## నగరాలు,పట్టణాల్లో వసతుల కల్పన


**అసెంబ్లీలో మంత్రి నారాయణ వెల్లడి**

అమరావతి,మార్చి5 :ఏపీలోని నగరాలు, పట్టణాల్లో జనాభా ప్రస్తుతం 36 శాతం ఉండగా, 2047 నాటికి 60 శాతానికి చేరుతుందని మంత్రి నారాయణ తెలిపారు. దీనికి తగినట్లుగా సదుపాయాలు కల్పించడంపై దృష్టి సారించామని చెప్పారు. గురువారం ఏపీ శాసనసభలో పురపాలకశాఖ బడ్జెట్ రూ.14,538కోట్ల బ్జడెట్ గ్రాంట్ల కోసం అసెంబ్లీలో మంత్రి నారాయణ ప్రతిపాదించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చెత్త సేకరణ, నిర్వహణ, నీటి పునర్వినియోగం, ప్రతి ఒక్కరికీ ఇళ్లు, రోడ్లు, ఆసుపత్రులు, శ్మశానాలు వంటి అంశాలపై దృష్టి సారించామని మంత్రి వివరించారు. ప్రస్తుతం నగరాలు, పట్టణాల్లో 2100 ఎంఎల్‌డీ తాగునీరు సరఫరా చేస్తున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా డంపింగ్ యార్డుల్లోని చెత్తను పూర్తిగా క్లియర్ చేస్తున్నామని.. జూన్ నాటికి అన్ని డంపింగ్ యార్డులు శుభ్రంగా తయారవుతాయని వెల్లడించారు. గతంలో 5 లక్షల టిడ్కో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించగా.. వైసీపీ అధికారంలోకి వచ్చాక వాటిని 2.65 లక్షలకు కుదించి, రంగులు మార్చిందన్నారు. ఇళ్లు కట్టకుండానే బిల్లులు చేసిందని విమర్శించారు. దీంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం రూ.4,451 కోట్లు హడ్కో రుణం మంజూరైందని.. ఉగాది నాటికి లక్ష టిడ్కో ఇళ్లు సిద్ధం చేస్తామని మంత్రి తెలిపారు. మున్సిపాలిటీలకు పన్నుల రూపంలో వచ్చిన రూ. 3,500 కోట్లను వైసీపీ దారి మళ్లించిందని మంత్రి ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పన్ను డబ్బులను సంబంధిత మున్సిపాలిటీల్లోనే ఖర్చు చేసుకునేందుకు అనుమతించామని చెప్పారు. విశాఖపట్నం, విజయవాడల్లో మెట్రో పనులు త్వరలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు.

## ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

**దిగుమతుల సుంకాలను తిరిగి చెల్లించాల్సిందే**

**అమెరికన్ ట్రేడ్ కోర్టు తీర్పు**



వాషింగ్టన్,మార్చి5 అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. దిగుమ తులపై విధించిన సుంకాలను తిరిగి చెల్లించాల్సిందేనని ట్రేడ్ కోర్టు తీర్పు ఇచ్చింది. ఇటీవల 1977 అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద ట్రంప్ విధించిన భారీ టారిఫ్‌లను సుప్రీం కోర్టు రద్దు చేసింది. ఇకపై ఈ టారిఫ్‌ల వసూళ్లు నిలిపివేయాలని కోర్టు అధికారులకు ఆదేశించింది. అయితే, ఇప్పటికే వసూలు చేసిన సుంకాలను తిరిగి ఇవ్వాలా లేదా అన్న అంశంపై స్పష్టత ఇవ్వలేదు. తాజాగా ట్రేడ్ కోర్టు తీర్పుతో ఆ విషయంపై స్పష్టత వచ్చింది. అట్మస్ ఫిల్ట్రేషన్ అనే సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి రిచర్డ్ ఈటన్, ఈ సుంకాలు చెల్లించిన దిగుమతిదారులు రీఫండ్ పొందేందుకు అర్హులని పేర్కొన్నారు. అలాగే టారిఫ్‌ల రీఫండ్‌కు సంబంధించిన కేసులను తానే పర్యవేక్షిస్తానని తెలిపారు. అమెరికాలోకి దిగుమతయ్యే వస్తువులపై విధించిన సుంకాలు సాధారణంగా 'లిక్విడేషన్' అనే ప్రక్రియ ద్వారా ఖరారు అవుతాయి. ఈ ప్రక్రియలో కస్టమ్స్ అధికారులు నిర్ణయించిన సుంకాలపై దిగుమతిదారులు అభ్యంతరం వ్యక్తం చేయడానికి 180 రోజుల గడువు ఉంటుంది. ఆ గడువు దాటితే నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించాల్సిందే. ఇప్పటికే లిక్విడేషన్ ప్రక్రియ పూర్తయిన దిగుమతుల విషయంలో కూడా టారిఫ్‌లు లేకుండా కొత్తగా లెక్కలు చేయాలని సూచించింది. ఇదిలా ఉండగా, ప్రపంచ దేశాలపై సుమారు 15 శాతం వరకు కొత్త సుంకాలను విధించే ప్రతిపాదన ఈ వారం అమల్లోకి రావొచ్చని అమెరికా ఆర్థిక శాఖ కార్యదర్శి స్కాట్ బెసెంట్ తెలిపారు.

## అమెరికా కోసం భరాత నావికాదళం


**అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్**

**వార్తలను తిప్పికొట్టిన భారత ప్రభుత్వం**

న్యూఢిల్లీ,మార్చి5 మధ్యప్రాచ్యంలో కొన్ని రోజులుగా భీకర యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై దాడుల కోసం అమెరికా నావికాదళం భారత నౌకలను ఉపయోగిస్తోందంటూ విస్తృతంగా జరుగుతున్న ప్రచారాలను కేంద్రం ఖండించింది. ఆ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం, నిరాధారమని కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్ ఇటీవల ఓ ఛానల్ ఇంటర్వ్యూ సందర్భంగా మాట్లాడుతూ.. 'గల్ఫ్ ప్రాంతంలో అమెరికా సైనిక స్థావరాలపై ఒత్తిడి పెరగడంతో మా నావల్ బేస్‌లు ధ్వంసమయ్యాయి. మా నౌకాశ్రయ సదుపాయాలూ ధ్వంసమయ్యాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో మేము భారత్, ఆ దేశానికి చెందిన నౌకాశ్రయాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఇది సరైన మార్గం కాదు. అయినప్పటికీ పరిస్థితుల ప్రభావం కారణంగా అలా చేయక తప్పడం లేదు' అని మాక్‌గ్రెగర్ అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో ఈ వివాదం చెలరేగింది. దీనిపై స్పందించిన కేంద్ర విదేశాంగ శాఖ ఫ్యాక్ట్‌చెక్ విభాగం.. ఆ వ్యాఖ్యలను పూర్తిగా ఖండించింది. 'భారత పోర్టులు అమెరికా దాడులకు ఉపయోగిస్తున్నాయన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు' అని 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. నిర్ధారణ లేని సమాచారం సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దని హెచ్చరించింది.

## మరోమారు సోనూసూద్ ఉదారత

**గల్ఫ్‌లో చిక్కుకున్న వారికి వసతి సైకర్యం ఆఫర్**




ముంబై,మార్చి5 కరోనా కష్టకాలంలో నటుడు సోనూసూద్ దేశవ్యాప్తంగా ప్రజలను ఎంతగా ఆదుకున్నారో తెలిసిందే! వలస కార్మికులకు అండగా నిలిచారు. ఎంతో మందికి ఉపాధి చూపించారు. విదేశాల్లో చిక్కుకున్న వారిని ప్రత్యేక విమానాల ద్వారా తమ ఇళ్లకు చేర్చారు. ఇలా ఆపదలో ఉన్న వారికి 'నేనున్నా' అంటూ అండగా నిలుస్తూ.. తనలోని మానవత్వాన్ని చాటుకున్నారు. ఇప్పుడు యుద్ధ పరిస్థితుల కారణంగా విమాన సర్వీసులు రద్దు కావడంతో దుబాయ్‌లో చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఆయన సాయం చేయాలని నిర్ణయం తీసుకు న్నారు. అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఉచితంగా వసతి కల్పిస్తామని ప్రకటన చేశారు. ఏ దేశస్థులైనా సరే, ఎలాంటి షరతులు లేకుండా ఈ సదుపాయం ఉపయోగించుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. 'కష్ట సమయంలో మనసున్న మనిషిగా ముందుకు రావడం ఎంతో అవసరం. సహాయం అవసరమైనవారు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా డిటైల్స్‌తో మెసేజ్ చేయండి. మా టీమ్ తక్షణమే స్పందిస్తారు' అని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు. తనను సంప్రదిస్తే వారికి అక్కడే ఉచిత వసతిని సమకూరుస్తానని ప్రకటించారు.


# ప్రజలను ముంచే ..మూసీ అభివృద్ధి తగదు !



హైదరాబాద్,మార్చి5 అభివృద్ధి పేరిట అరాచకాలు, దాని వెనక సంపాదన లక్ష్యాలు..తప్ప ప్రజల పక్షాన ఆలోచించే ప్రభుత్వాలు కానరావడం లేదు. ప్రజలకు ఏం చేస్తే బాగుపడతారన్న ఆలోచనలు చేయడం లేదు., తాయిలాలతో ఓట్లు దండుకుని పాలన చేసే రోజులు పోవాలి. స్వాతంత్ర్యం లభించి 79 ఏళ్లు పూర్తి కావస్తున్న వేళ .. ఇంకా పేదరికం తాండవించ డానికి పాలకుల దూరదృష్టి, చిత్తశుద్ధి లోపమే ప్రధాన కారణం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వస్తున్న డబ్బును సమర్థంగా నిర్వహించడం లేదు. నేటికీ కిలో రూపాయి బియ్యం అందించడం ప్రజలను అవమాన పర్చడమే. పేదరికం పేరుతో నాలుగు రాళ్లు విదిలించి తమ పబ్బం గడుపుకోవడం, దాని వెనక ఉన్న అధికారదాహం గుర్తించాలి. పథకం ఏదైనా ప్రజలను మభ్య పెట్టడం ఒకటయితే..అధికారం అంటిపెట్టు కోవడం దాని లక్ష్యంగా మారింది. అన్నింటికి మించి తెలంగాణ రావాలని, కావాలని కొట్లాడిన ప్రజలంతా దగాపడ్డారు. మోసపోయారు. కానీ తెలంగాణ పేరుతో తీపికబుర్లు చెప్పిన వారంతా అందలం ఎక్కారు. కెసిఆర్ కుటుంబం ఇందులో ముందున్నది. లక్షల కోట్ల అప్పు మన నెత్తిన పెట్టి, అధికారం పోయినా తామే అభివృద్ధి చేశామని నంగనాచి కబుర్లు చెబుతోంది. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి ప్రాజెక్టుల పేరుతో ఊర్లు ఖాళీ చేయించారు. భూములు గుంజుకున్నారు. వారిని రోడ్డు పడేశారు. ఊళ్లకు ఊళ్లు మాయమయ్యాయి. ఆ ప్రాజెక్టుల్లో మా ఊరు ఉందని చూసుకుని మురిసేలా ..వారి జీవితాలను మాత్రం బాగు చేయాలేదు. ఏనాడు కూడా ఆ ప్రజల గురించి కెసిఆర్ ఆలోచించలేదు. ఫార్మాసిటీ పేరుతో కూడా అలాగే భూములను లాగేసుకున్నారు. ఇక కెసిఆర్‌ను తిట్టి, ఆయన తెలంగాణను అడ్డంగా దోచుకున్నాడని చెప్పి, ప్రజల మద్దతు పొంది అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి చేస్తున్నదేమిటి? ఆయన కూడా అదే దారిలో పాలన సాగిస్తున్నాడు. అన్నీ మంచే చేస్తున్నానని చెప్పే ప్రచార క్రమంలో ప్రజలను విస్మరిస్తున్నారు. ప్రజలను విస్మరించి, వారిని గోసపెట్టి చేపట్టే పనులతో ఏం బావరుకుందామని అనుకుంటున్నారో చెప్పాలి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంలో కానీ, మూసీ నుంచి మురికిని తరిమి వేయడంలో కానీ ప్రజలకు అభ్యంతరం ఉండదు. ఎక్కడో సర్దార్ సరోవర్ ప్రాజెక్టులో అత్యంత ఎత్తయిన పటేల్ విగ్రహాన్ని కట్టారని, హైదరాబాద్‌లో అంతకు మించి గాంధీ విగ్రహం కట్టడం లక్ష్యంగా చేస్తున్న ప్రయత్నంలో ఆంతర్యం బోధపడనిది కాదు. మూసీ అభివృద్ధి వరకు బాగానే ఉంది. కానీ భారీ విగ్రహాలతో సాధించేదేముంది. గాంధీకి భారీ విగ్రహం లేకుంటే ఆ మహాత్ముడికి వచ్చే నష్టం ఏమీ లేదు. కానీ ఈ విగ్రహం పేరుతో, మూసీ ప్రక్షాళన పేరుతో వేలాదిమంది ప్రజలను నిరాశ్రయులను చేయాలన్న కుటిల యత్నాలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిందే. మూసీ పరివాహక ప్రాంతంలో తరలించా లనుకుంటున్న ప్రజలకు ముందుగా ఎక్కడ ఇళ్లు నిర్మిస్తారో చెప్పండి. ఉన్న భూములను వేలం వేస్తూ పోతున్న రేవంత్ ప్రభుత్వం ఈ పేదలకు ఎక్కడ భూములు ఇస్తుందో ముందు చెప్పాలి. హైదరాబాద్ నగర అభివృద్ధిలో భాగంగా పేరుతో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపడుతున్న మూసీ నది అభివృద్ధి ప్రణాళిక కారణంగా ఎన్నివేల కుటుంటంబాలు రోడ్డున పడతాయో చెప్పాలి. ఖమ్మం జిల్లాలో రాత్రికి రాత్రి భూదాన్ భూముల పేరుతో ప్రజలను రోడ్డున పడేశారు. ఉన్న జాగాల్లోనే వారిని ఎందుకు ఉండనీయడం లేదు. కొత్తగా ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని చెప్పడం దగా చేయడం తప్ప మరోటి కాదు. ఉన్న భూములను అమ్ముకోవడం, ఉన్నావారిని ఖాళీ చేయించడం ద్వారా తెలంగాణ ప్రజలను రాచి రంపాన పెడుతున్న ఈ ప్రభుత్వ చర్యలను ప్రజలు నిలదీయాల్సిందే. నగరంలో మూసీ ప్రక్షాళన పేరుతో గాంధీ సరోవర్ ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా ప్రచారం చేస్తున్నారు. మూసీ నదిని శుద్ధి చేసి, రివర్ ఫ్రంట్‌గా తీర్చిదిద్ది, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వం సంకల్పం మంచిదే అయితే ప్రజలు కూడా స్వాగతిస్తారు. కానీ అభివృద్ధి పేరుతో వారి గూడును చెదరగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. నిజంగానే వారిని ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం చేస్తే ప్రణాళిక గొప్పగా ముందుకు సాగుతుంది. మూసీ అభివృద్ధి మంచి సంకల్పమే అయితే ఖాళీ చేయించే వారికి భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు, ఫ్లాట్‌కు ఫ్లాట్ ఎక్కడ ఇస్తారో ముందుగా ప్రకటించాలి. అక్కడ కాలనీలు అన్ని వసతులతో నిర్మించాలి. మీరు ఇవ్వాలను కుంటున్న పిచ్చుక గూడు ఇందిరమ్మ ఇళ్లతో ప్రజలను మభ్య పెట్టరాదు. మూసీ నదిని శుద్ధి చేయాల్సిందే. ఈకంపును దూరం చేయాల్సిందే. పర్యావరణ పునరుద్ధరణ జరగల్సిందే. వరద నియంత్రణ చేయల్సిందే. పర్యాటకాభివృద్ధి కూడా రావాల్సిందే. ఇవన్నీ నగర ప్రజలు కోరుకుంటున్నవే. మీరు చేస్తానంటే వద్దని అనడం లేదు. కానీ ప్రజలను ఏమార్చి వారిని తరిమి కొట్టి ఇదంతా చేయడం ద్వారా వచ్చే ప్రయోజనాలను పొందాలన్న యత్నం మాత్రం సరికాదు. గత కొన్ని దశాబ్దాలుగా మూసీ కాలుష్యానికి గురైందన్నది కళ్లకు కనిపిస్తున్న నిజం. ప్రభుత్వం ప్రకటిస్తున్న మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి కేవలం కార్పోరేట్ ప్రయోజనాలకే అన్న అపోహ ఉంది. అయితే మూసీ వెంట ఉన్న ప్రజల నివాస హక్కులు, జీవనోపాధి, భద్రత గాలికి వదిలేసి ముందుకు సాగాలన్న నిరంకుశ విధానమే సరికాదు. దీనినే ప్రతి ఒక్కరు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పేరుతో ప్రజల గూడును, ఇంటితో వారికున్న అనుబంధాన్ని నిరంకుశంగా తొలగిస్తామంటే కుదరదు. హైదరాబాద్ నగరంలో మొత్తం 55 కిలోమీటర్ల పరిధిలో మూసీని శు భ్రపరిచి పునరుద్ధరించాలన్న సంకల్పాన్ని అక్కడ నివసిస్తున్న ప్రజలు కూడా స్వాగతించేలా కార్యాచరణ ఉండాలి. వారిని కూడా ఈ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలి. ఇక్కడ నివసిస్తున్న వారిని తరలిస్తే..మూసీ కంపు నుంచి బయట పడ్డామన్న భావన ప్రజల్లో రావాలి. అంతకన్నా మంచి ప్రాంతంలో వారికి ఇల్లు కట్టించి ఇవ్వాలి. ఆకర్షణీయమైన మూసీ ప్రాజెక్టులో ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా కాపాడే ప్రణాళిక ఉండాలి. పునరావాసం అన్నది మూసీ ప్రక్షాళనకు మించిన ప్రాజెక్టులా ఉండాలి. ఇక్కడినుంచి తరలించిన వారు నివసించే ప్రాంతం మరో ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా మారాలి. ఒక నివాసాన్ని కూల్చడం సులభం. కానీ ఒక సమాజాన్ని మళ్లీ నిర్మించడం కష్టసాధ్యం. పునరావాసం అంటే కేవలం కొత్త ఇల్లు కట్టివ్వడం కాదు. అదే పరిసరాల్లో ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు కల్పించడం కూడా అంతే అవసరం. లేకపోతే ప్రజలు మానసికంగా కృంగి కృశించి పోతారు. గతంలో జరిగిన అనుభవాల దృష్ట్యా మూసీ పరివాహకంలో ప్రజలను తరలించే ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. వారికి ఉత్తేజాన్ని కలిగించేలా ఉండాలి. ఈ ప్రాజెక్టులో భాగమైనందుకు వారంతా ఆనందించేలా ఉండాలి. అంతేకానీ రోడ్డున పడేసే కార్యక్రమం కారాదు. అప్పుడు కెసిఆర్ పాలనకు, రేవంత్ పాలనకు తేడాలేదన్న భావన కలుగుతుంది. ఆ ఒక్కటి చాలు చితి పెట్టడానికి అని గుర్తించాలి.

# తగ్గేదే లేదంటున్న ఇరాన్

- ఇజ్రాయిల్, అమెరికాలకు దీటుగా జవాబు
- మిస్సైళ్లు, డ్రోన్‌లతో విరుచుకు పడుతున్న ఇరాన్
- చైనా సహకారంతోనే అంటూ..అంతర్జాతీయ కథనాలు



టెహ్రాన్,మార్చి5 ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడుల నేపథ్యంలో ఇరాన్ ఇటీవల దీటుగా బదులిస్తోంది. దాడుల్లో ఎక్కడా తగ్గడం లేదు. తమ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ మృతి అనంతరం మధ్య ప్రాచ్య దేశాలపై ఇరాన్ భీకర దాడులు చేపట్టింది. భారీ ఆయుధాలతో విరుచుకుపడుతూ పశ్చిమాసియా దేశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఓవైపు ఇరాన్ వద్ద ఆయుధ నిల్వలు తగ్గిపోతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్, అమెరికా ఆస్తులే కాకుండా యూఏఈ, ఒమన్, బహ్రెయిన్, సౌదీ అరేబియా వంటి 10 దేశాలపై ఇరాన్ ఏకధాటిగా దాడిచేస్తున్న విధానాన్ని చూస్తే ఆ దేశం వద్ద భారీ క్షిపణులు, డ్రోన్లు ఉన్నాయనే సందేహం తలెత్తకమానదు. అయితే.. దశాబ్దాలుగా ఆ దేశం ఎంతో కృషిచేసి ఇంత భారీఎత్తున ఆయుధ సామగ్రిని నిర్మించుకుంది. మరి ఆ దేశం ఆయుధగారాన్ని పెంచుకోవడంలో చైనా హస్తం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా స్పష్టమవుతోంది. ఆ మీడియా నివేదికల ప్రకారం.. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ముందే ఇరాన్‌కు చైనా ఆయుధాలను సరఫరా చేసినట్లు తెలుస్తోంది. వీటిలో ఆయుధాల్లో షాహిద్ క్లాస్ కామికేజ్ డ్రోన్ల నుంచి ఫత్తాహ్ క్లాస్ హైపర్‌సోనిక్ మిసైల్స్ వరకు ఇరాన్ భద్రతా వ్యూహంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి శత్రు దేశాలపై దాడిచేయగల సామర్థ్యాన్ని ఇవి కలిగి ఉంటాయి. అయితే.. ఇరాన్ ఈ ఆయుధాలను అభివృద్ధి చేసుకోవడంలో చైనా పాత్ర ఎంతమేర ఉందనేదానిపై స్పష్టత లేదు. ఇక.. గత శు క్రవారం ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలు దాడిచేసి.. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హతమార్చిన సంగతి తెలిసిందే. ఆ ఘటన తర్వాత ఇరాన్‌కు ప్రమాదకర ఆయుధాలను, అదనపు రక్షణ ఎలా పొందాలో చైనా వివరించిందని మధ్యప్రాచ్యంలోని ఓ మీడియా సంస్థ నివేదించింది. ఇదిలా ఉండగా.. చైనా తయారుచేసిన సీఎం 302 యాంటీ షిప్ క్షిపణుల కొనుగోలుపై

ఇరాన్-చైనా ఒప్పందం చేసుకోవాలనుకున్నట్టు రాయిటర్స్ తన కథనంలో రాసుకొచ్చింది. ఇక.. ఇరాన్ ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఆయుధాలలో ఎక్కువ భాగం ఆ దేశంలోనే ఉత్పత్తి అయినవే అయినప్పటికీ.. వాటిలో చాలావరకు చైనా పాత డిజైన్ల ఉత్పత్తులు లేదా చైనా తయారీ భాగాలపై ఆధారపడి ఇరాన్ రూపొందించుకుని ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే.. కొన్నేళ్లుగా ఇరాన్ ఆయుధగార నిర్మాణంలో చైనా కీలకంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో డ్రాగన్ దేశం సాయంలేకుండా.. ఇరాన్ ఇంత పెద్దఎత్తున క్షిపణులు, డ్రోన్ల సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అసాధ్యమని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు. కాగా.. ఇరాన్‌కు1979-1989 కాలంలో తొలిసారి ఆయుధాలు సరఫరా చేసింది చైనా. పశ్చిమ దేశాలు విధించిన ఆయుధ నిషేధాల నడుమ 1986లో హై 2, సీ 801 యాంటీ షిప్ వ్యవస్థలను నాడు చైనా సరఫరా చేసింది. ఇరాన్‌కు చైనా అతిపెద్ద ఆయుధ సరఫరాదారుల్లో ఒకటని స్టాక్‌హోమ్ పీస్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. విమానాలు, క్షిపణులు, తుపాకీ వ్యవస్థలు సహా రక్షణ పరికరాలను అందించిందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. 2005లో ఇంటర్నేషనల్ ఆటోమిక్ ఎనర్జీ ఏజెన్సీ ఇరాన్ అణు వ్యాప్తి నిరోధక ఒప్పందం పాటించలేదనే కారణంగా ఇరాన్‌కు చైనా ఆయుధ సామగ్రి సరఫరాను నిలిపివేసింది. అమెరికా ఆంక్షలు చైనా ఆయుధ విక్రయాలను మరింత నియంత్రించాయి.

# ఉగాదికి ఉస్తాద్ ఊచకోత

### 19ననే వస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్




'ఉస్తాద్ భగత్ సింగ్'గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్ . ఆయన టైటిల్ పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని హరీశ్ శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. ఉగాదికి దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు అధికారికంగా వెల్లడించారు. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నట్లు తెలిపారు. 'ఈ ఉగాదికి ఉస్తాద్ ఊచకోత' అంటూ కొత్త పోస్టర్‌ను మేకర్స్ పంచుకున్నారు. మొదట ఈ చిత్రాన్ని మార్చి 26న విడుదల చేయాలని భావించారు. అన్ని పనులు పూర్తి కావడంతో వారం ముందుగానే మార్చి 19న ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు సిద్ధమయ్యారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో శ్రీలీల, రాశీఖన్నా కథానాయికలు. పోలీస్ ఆఫీసర్‌గా పవన్ స్టైలిష్‌గా కనిపించనున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన పాటలు, వీడియోలు మంచి ఆదరణను సొంతం చేసుకున్నాయి.

# వృషకర్మ ఈవెంట్‌లో కిందపడ్డ నాగచైతన్య

### తన కెరీర్లోనే బెస్ట్ సినిమా అన్న దర్శకుడు కార్తీక్ దండు

'వృషకర్మ' ఈవెంట్‌లో హీరో నాగచైతన్య పడిపోయారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ గ్లింప్స్ రిలీజ్ ఈవెంట్‌ను ప్రసాద్ ఐమ్యాక్స్ పీసీఎక్స్ స్క్రీన్‌లో గురువారం నిర్వహించారు. ఈ వేడుకలో చిత్ర బృందం స్పీచ్ పూర్తయ్యాక మీడియాతో చిట్‌చాట్ కోసం కుర్చీలను వేదికపై తీసుకొచ్చారు. ఓ కుర్చీలో నాగచైతన్య కూర్చోగానే అది ఒక్కసారిగా వంగిపోయింది. దీంతో, చైతన్య వెనక్కిపడిపోయారు. చిత్ర బృందం, అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు. చైతన్యకు ఏమైనా దెబ్బ తగిలిందేమోనంటూ కంగారుపడ్డారు. అప్పటికే తేరుకున్న చైతన్య.. పక్కనే ఉన్న దర్శకుడు కార్తీక్ దండు సహాయంతో లేచి మరో కుర్చీలో కూర్చున్నారు. సిబ్బందిపై చైతన్య కాస్త అసహనం వ్యక్తం చేస్తూనే.. వృషకర్మ చిత్రం గురించి మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. విరూపాక్ష'తో టాలీవుడ్‌ను వణికించిన దర్శకుడు కార్తీక్ దండు, ఇప్పుడు నాగచైతన్యతో కలిసి 'వృషకర్మ' అనే భారీ మిథికల్ థ్రిల్లర్‌ను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో కార్తీక్ తన సినీ ప్రయాణం, అక్కినేని కుటుంబంతో తనకున్న అనుబంధం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కార్తిక్ మాట్లాడుతూ.. 'ఏ దర్శకుడికైనా తన హీరోకి కెరీర్ బెస్ట్ సినిమా ఇవ్వాలని ఉంటుంది. నేను అక్కినేని నాగచైతన్యకు తన కెరీర్‌లోనే ది బెస్ట్ సినిమా ఇస్తున్నాను' అని కార్తీక్ దండు ఎంతో కాన్ఫిడెంట్‌గా చెప్పారు. అంతేకాకుండా, 'నాకు సినిమాపై ఇష్టం పెరగడానికి కారణం కింగ్ నాగార్జున గారే. ఆయనే నా మొదటి హీరో. అలాంటిది ఈరోజు ఆయన అబ్బాయితో సినిమా చేయడం, అది కూడా ఇంత పెద్ద స్థాయిలో చేయడం నా అదృష్టం' అంటూ తన అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే, ఈ సినిమా విజువల్స్ మిథికల్ ఎలిమెంట్స్ కోసం చిత్ర బృందం గత రెండేళ్లుగా ఎంతో కష్టపడుతోందని, గ్లింప్స్ అనేది కేవలం శాంపిల్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. సుకుమార్ రైటింగ్స్, ÷ఎఅఅ బ్యానర్లపై వస్తున్న ఈ చిత్రం నాగచైతన్యను ముందెన్నడూ చూడని ఒక కొత్త అవతారంలో చూపించబోతోందని కార్తీక్ మాటల ద్వారా అర్థమవుతోంది. దర్శకుడికి హీరోపై ఉన్న ఈ నమ్మకం, అక్కినేని ఫ్యాన్స్‌లో సినిమాపై భారీ అంచనాలను పెంచేసింది.

# క్యూరేటర్‌తో గంభీర్ వాగ్వాదం..

ముంబైలోని ప్రతిష్టాత్మక వాంఖడే స్టేడియంలో టీ20 వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్‌కు ఆతిథ్యమిస్తోంది. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగనున్న ఈ హై వోల్టేజ్ పోరుకు ముందు పిచ్ రిపోర్ట్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా వాంఖడే పిచ్ బ్యాటర్లకు స్వర్గధామంలా ఉంటుంది, కానీ ఈసారి బయటకు వచ్చిన పిచ్ దృశ్యాలు టీమిండియా మేనేజ్‌మెంట్‌ను కాస్త కలవరపెడుతున్నాయి. పిచ్‌పై స్పష్టంగా కనిపిస్తున్న పచ్చని గడ్డి, పేస్ బౌలర్లకు వరంగా మారేలా కనిపిస్తోంది. పిచ్ కండిషన్స్ చూసిన భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, పిచ్ క్యూరేటర్‌తో తీవ్రంగా చర్చించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. మంగళవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్ సమయంలో గంభీర్ క్యూరేటర్‌తో చాలా సీరియస్‌గా మాట్లాడటం, అసంతృప్తి వ్యక్తం చేయడం వంటి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పిచ్‌పై గడ్డి ఉండటం వల్ల బంతి అనూహ్యంగా స్వింగ్ అయ్యే అవకాశం ఉంటుంది. ఇదే జరిగితే ఇంగ్లాండ్ పేసర్లు జోఫ్రా ఆర్చర్, మార్క్ ఉడ్ వంటి వారు భారత టాప్ ఆర్డర్‌ను ఇబ్బంది పెట్టే ప్రమాదం ఉంది.వాంఖడే స్టేడియం చరిత్రను పరిశీలిస్తే, ఇక్కడ ఛేజింగ్ చేయడం సులభమని పేరుంది. కానీ ఈ గడ్డి పిచ్ కనుక మారకపోతే, టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుని ప్రత్యర్థిని దెబ్బకొట్టాలని చూస్తుంది. ఇంగ్లాండ్ ఆటగాళ్లకు ఐపీఎల్ వల్ల ఇక్కడి పరిస్థితులపై మంచి అవగాహన ఉంది. ఒకవేళ పిచ్ పేసర్లకు అనుకూలిస్తే, ఇంగ్లాండ్ బౌలింగ్ అటాక్ భారత్‌కు కఠిన సవాల్ విసరడం ఖాయం.

# దశాబ్దాల నుంచి మారని సౌతాఫ్రికా తీరు!




సౌతాఫ్రికా గుండె మరోసారి బద్ధలైంది. ఐసీసీ వరల్డ్?కప్?ను ముద్దాడాలన్న ఆశలు మళ్లీ ఆవిరైపోయాయి. ఓటమిలేకుండా వరుస విజయాలతో సెమీస్? చేరిన సఫారీలు అసలైన పోరులో బోల్తా కొట్టారు. అయితే ప్రతి మెగా టోర్నీలోనూ టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగడం, లీగ్ మ్యాచుల్లో ప్రత్యర్థులను చిత్తు చేస్తూ అజేయంగా ముందుకు సాగడం, తీరా సెమీఫైనల్ లేదా ఫైనల్ వంటి కీలక సమయం వచ్చేసరికి చేతులెత్తేయడం ఈ జట్టుకు అలవాటుగా మారిపోయింది. 2026 టీ20 ప్రపంచకప్‌లో కూడా సరిగ్గా ఇదే జరిగింది. అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ విభాగాల్లో ఎంతో బలంగా ఉండి, సూపర్ 8లో భారత్ వంటి టాప్ జట్టును కూడా ఓడించిన సఫారీలు, సెమీస్‌లో మాత్రం చిత్తవ్వడం అభిమానులకు మింగుడుపడటం లేదు. అసలు ఈ 'చోకర్స్' ట్యాగ్ నుంచి సౌతాఫ్రికా ఎప్పుడు బయటపడుతుంది? దశాబ్దాలుగా వెన్నాడుతున్న ఆ శాపం ఏంటి? అనే అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఈ టోర్నీలో ఇప్పటివరకు ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ గెలిచిన సౌతాఫ్రికా, సెమీఫైనల్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన పోరులో ఏమాత్రం కాన్ఫిడెంట్‌గా కనిపించలేదు. మొదట బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 20 ఓవర్లలో 169 పరుగులు మాత్రమే చేయగలిగింది. కివీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో మార్క్రమ్ (18), డికాక్ (10) వంటి స్టార్ ఆటగాళ్లు త్వరగానే పెవిలియన్ చేరారు. మార్కో యాన్సెన్ 55 పరుగులతో పోరాడినప్పటికీ జట్టుకు భారీ స్కోరు లభించలేదు. అనంతరం 170 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్, కేవలం 12.5 ఓవర్లలోనే ఒకే ఒక వికెట్ కోల్పోయి 173 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. 9 వికెట్ల తేడాతో సౌతాఫ్రికా ఓడిపోవడం తమ నాకౌట్ వైఫల్యానికి నిదర్శనంగా నిలిచింది.సౌతాఫ్రికా క్రికెట్ చరిత్రలో ఎంతోమంది దిగ్గజ ఆటగాళ్లు ఉన్నా ఇప్పటివరకు ఐసీసీ వరల్డ్?కప్? ట్రోఫీ కూడా ఆ దేశానికి లభించలేదు. టీ20 ప్రపంచకప్, 50 ఓవర్ల వరల్డ్ కప్ ఏ ఫార్మాట్?లోనూ వారు విజేతగా నిలవలేకపోయారు. టాలెంట్?కు కొదవ లేకపోయినా కీలక మ్యాచుల్లో ఒత్తిడిని జయించలేకపోవడం ఈ జట్టుకు పెద్ద బలహీనతగా మారింది. 2025లో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ గెలిచి కొంత ఉపశమనం పొందినప్పటికీ పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మాత్రం ఆ ఆశ ఇంకా తీరలేదు. సెమీఫైనల్ వరకు వచ్చి ఖాళీ చేతులతో వెనుదిరగడం సఫారీ జట్టుకు ఒక నిరంతర వేదనగా మారిపోయింది.నాకౌట్ మ్యాచుల్లో సౌతాఫ్రికా తడబడటం అనేది 1992 నుంచి మొదలైంది. ముఖ్యంగా 1999 వన్డే వరల్డ్?కప్ సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై జరిగిన ఆ రనౌట్ ఉదంతం ఇప్పటికీ క్రికెట్ చరిత్రలో ఒక పీడకలగా మిగిలిపోయింది. గెలవడానికి ఒక్క పరుగు మాత్రమే కావాల్సిన సమయంలో జరిగిన ఆ గందరగోళం సౌతాఫ్రికాకు 'చోకర్స్' అనే ముద్రను వేసింది. అంతకుముందు 1996 క్వార్టర్ ఫైనల్, 2015, 2023 సెమీఫైనల్స్?లోనూ ఇలాగే ఓటమిపాలయ్యారు. 2024 టీ20 ఫైనల్‌లో భారత్?పై చేజేతులా మ్యాచ్?ను పోగొట్టుకున్నారు. ఈ మ్యాచ్?లో 7 పరుగుల తేడాతో ఓడిపోవడం వారి హార్ట్ బ్రేక్ చరిత్రలో మరో బిగ్ షాక్.సౌతాఫ్రికా జట్టుకు టీ20 ప్రపంచకప్ చరిత్రలో నాకౌట్ దశ ఒక తీరని కలగానే మిగిలిపోయింది. ఈ టోర్నీ ఆరంభం నుంచి చూస్తే 2007, 2010, 2012 సంవత్సరాల్లో సూపర్ 8 దశకే పరిమితమైన ప్రోటీస్ జట్టు 2009, 2014 సంవత్సరాల్లో సెమీఫైనల్ వరకు వచ్చి ఓటమిపాలైంది. 2016లో సూపర్ 10 దశలో, 2021, 2022లో సూపర్ 12 దశలోనే వెనుదిరగాల్సి వచ్చింది. ఇక 2024లో అద్భుతంగా ఆడి ఫైనల్ చేరి రన్నరప్‌గా నిలిచినప్పటికీ, 2026 ఎడిషన్‌లో మళ్లీ సెమీఫైనల్‌లోనే వెనుదిరగడం ఆ జట్టు నాకౌట్ వైఫల్యాల పరంపరను కొనసాగిస్తోంది. దశాబ్దాల కాలంగా ఎందరో దిగ్గజాలు మారినా, ఈ ఫార్మాట్‌లో సౌతాఫ్రికాకు సెమీస్ గండం మాత్రం ఒక పీడకలలా వెంటాడుతోంది. దశాబ్ద కాలంగా డేవిడ్ మిల్లర్ సౌతాఫ్రికాకు బలమైన పిల్లర్?గా ఉంటున్నాడు. జట్టు ఓడిపోయే స్థితి నుంచి అనేకసార్లు బయటపడేశాడు. కెరీర్?లో అనేక మ్యాచ్?ల్లో జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ స్టార్ హిట్టర్ మిల్లర్ ప్రస్తుత టోర్నీలోనూ తన వంతు ప్రయత్నం చేశాడు. కెనడాపై 39, భారత్?పై 63, జింబాబ్వేపై 22 పరుగులు చేస్తూ జట్టును ముందుకు నడిపించారు. 36 ఏళ్ల వయసులో కూడా తన దేశం కోసం ఒక్క వరల్డ్ కప్ అయినా గెలవాలని ఎంతో పట్టుదలతో పోరాడుతున్నాడు. ప్రస్తుతం జట్టులో సీనియర్ మోస్ట్ ప్లేయర్ అయిన మిల్లర్, ఒత్తిడిలోనూ నిలకడగా రానిస్తూ 'ఫామ్ పర్మనెంట్' అని నిరూపిస్తున్నారు. కానీ జట్టుగా చూస్తే మాత్రం దురదృష్టం వెంటాడుతూనే ఉంది.

# ఘనంగా అర్జున్ టెండూల్కర్, సానియా చందోక్ వివాహం



భారత మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ఇంట్లో పెళ్లివేడుకలు జరిగాయి. సచిన్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ వివాహం ఘనంగా జరిగింది. అర్జున్, సానియా చందోక్‌ను వివాహం చేసుకున్నాడు. మార్చి 3న మహాలక్ష్మి రేస్ కోర్స్‌లో ఒక ప్రైవేట్ మెహందీ వేడుక నిర్వహించారు. ఈ వేడుకకు పలువురు క్రికెటర్లు హాజరయ్యారు. ఈరోజు ముంబైలో అర్జున్, సానియాల వివాహం ఇరుకుటుంబాల పెద్దలు, బంధువులు, పలువురు ప్రముఖుల సమక్షంలో ఘనంగా జరిగింది. భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనితో సహా పలువురు క్రికెటర్లు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖ అతిథులు కూడా ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అర్జున్ వివాహ వేడుకల్లో ఐసీసీ ఛైర్మన్ జైషా, టీమిండియా మాజీ క్రికెటర్, ప్రస్తుత సెలెక్టర్ అజిత్ అగార్కర్ కూడా కనిపించారు. వీరితో పాటు మాజీ భారత ఆటగాడు, మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ తన భార్య విజేత పెంధార్కర్?తో కలిసి వేడుకకు హాజరయ్యాడు. మాజీ క్రికెటర్లు అజింక్య రహానే, అనిల్ కుంబ్లే, సురేష్ రైనా, వెంకటేష్ ప్రసాద్, ఆకాష్ చోప్రా, టీఎంసీ ఎంపీ యూసుఫ్ పఠాన్ వంటి దిగ్గజాలు ఈ వేడుకలో పాల్గొన్నారు.కుమారుడి వివాహానికి సచిన్ టెండూల్కర్ పలువురు రాజకీయ ప్రముఖులను కూడా ఆహ్వానించారు. వీరిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వంటి వారు ఉన్నారు. రాజకీయ, క్రీడా, సినీ, వ్యాపార, ఇతర రంగాలకు చెందిన ప్రముఖుల రాకతో పెళ్లి వేడుకలో సందడి నెలకొంది. అర్జున్ టెండూల్కర్ వివాహం చేసుకున్న అమ్మాయి పేరు సానియా చందోక్. ఆమె అర్జున్‌కు స్నేహితురాలు, చాలా కాలం నుంచి వీరు ప్రేమించుకునంటున్నారుని తెలుస్తోంది. ఆమె ముంబై పారిశ్రామికవేత్త రవి ఘాయ్ మనవరాలు. సానియా చందోక్ ఒక 'పెట్ కేర్' బ్రాండ్‌ను నిర్వహిస్తోంది. అక్కడ జంతువుల స్కిన్ కేర్, గ్రూమింగ్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. ఐపీఎల్ 2026లో అర్జున్ టెండూల్కర్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టు తరపున ఆడనున్నాడు. అంతకుముందు అర్జున్ టెండూల్కర్ ముంబై ఇండియన్స్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్ వేలంలో లక్నో జట్టు అర్జున్ ను తీసుకుంది. లక్నో జట్టు అర్జున్‌కు ఎన్ని అవకాశాలు ఇస్తుంది, అతడి ప్రదర్శన ఎలా ఉంటుందోనని సచిన్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# నూతన సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

### ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే:మదన్ మోహన్

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్5/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి మునిసిపల్ కేంద్రంలోని 3 వవార్డులో ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు సీసీ రోడ్డుపనులను మునిసిపల్ చై ర్మన్ పద్మ శ్రీకాంత్ గురువారంప్రారంభించా రుఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్ర చారంలో భాగంగా మూడో వార్డులో పర్య టించిన సమయంలో స్థానిక ప్రజలు వార్డు లో ఉన్న సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిప త్రం సమర్పించారు గత 40 సంవత్సరాల క్రితం వేసిన రోడ్లు డ్రైనేజీలు తప్పనేటి వర కు వార్డులో అభివృద్ధి జరగలేదని ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారుదీనిపై స్పం దించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎ న్నికలు ముగిసిన నెలరోజులలోపే నూతన సీసీ రోడ్డు పనులతో పాటువార్డులో అభి వృద్ధి పనులనుచేపడతామని హామీ ఇచ్చా రుఇచ్చిన మాట ప్రకారం గెలిచిన కేవలం 2 0 రోజులలోపే రోడ్డుపనులను ప్రారంభించ డంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీ కాంత్ మాట్లాడుతూ మాటఇచ్చి నిలబెట్టు కున్నఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎల్లా రెడ్డిని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు ఎల్లారెడ్డిని రా ష్ట్రంలోనేనెంబర్ వన్ మున్సిపాలిటీగాతీ ర్చి దిద్దేందుకు అందరంకలిసి పనిచేస్తామ ని ఈసందర్భంగాఆయన పేర్కొన్నారు కా ర్యక్రమంలో స్థానిక 3 వ వార్డ్ కౌన్సిలర్ కా సర్ఉన్నీసా రఫీఖ్ గాదెతిరుపతి దశరథ్ చంద్రయ్య శంకర్ తమ్మల గాయత్రి శ్యాం సుందర్ మంచిర్యాల మహేశ్వరి విద్యాసా గర్ మున్సిపల్ కమిషనర్ మహేష్ మాజీ కోఆప్షన్ సభ్యులు ముజీబ్ షరీఫ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ 3వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుకారాం త దితరులు కాలనీ వాసులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609